


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 19 సంచిక : 144 | 18-08-2026 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00




## బీహార్ అశోక్‌ధామ్ ఆలయంలో
# తొక్కిసలాట

బిహార్‌లో విషాదం చోటుచేసుకుంది. లఖిసరాయ్ జిల్లాలోని అశోక్‌ధామ్ ఆలయంలో సోమవారం తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. శ్రావణమాసం సోమవారం కావడంతో ఈ శివాలయానికి భారీగా భక్తులు తరలివచ్చారు.

వివరాలు 2లో..



## బెంగాల్ తారాపీఠ్ హోటల్‌లో
# మంటలు

పశ్చిమ బెంగాల్ లోని బీర్‌భూమ్ జిల్లా తారాపీఠ్‌లో ఒక హోటల్‌లో మంటలు చెలరేగడంతో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. సోమవారం తెల్లవారుజామున గ్రౌండ్‌ఫ్లోర్ లోని హోటల్ రిసెప్షన్‌లో ఈ మంటలు మొదలయ్యాయి. క్షణాల్లోనే భవనమంతా వ్యాపించాయి. అప్పుడు అతిథులంతా నిద్రలో ఉన్నారు. ఈ ఘటనలో పలువురు గాయపడ్డారు. ఓ నాలుగు అంతస్తుల హోటల్ భవనంలో ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగి ఏడుగురు సజీవ దహనం కాగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.



## బీహార్ ఆలయ
# తొక్కిసలాట ఘటన

### తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధాని మోడీ

బిహార్ లఖిసరాయ్‌లోని అశోక్ ధామ్ ఆలయం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతికి గురయ్యారు. తొక్కిసలాటలో ఏడుగురు మృతి చెందడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రధాని పోస్టు చేశారు. బిహార్‌లోని లఖిసరాయ్‌లో జరిగిన తొక్కిసలాటలో భక్తులు ప్రాణాలు కోల్పోవడం తీవ్రంగా కలచి వేసింది. ఈ దుఃఖ సమయంలో మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడిన వారు త్వరగా కోలు కోవాలని ఆశిస్తున్నాను. బాధితులకు స్థానిక యంత్రాం గం సహాయం అందిస్తోంది' అని ప్రధాని మోదీ అన్నారు.

2




## 22ఎ అధికారుల
# తప్పిదమే..

### ఆ భూములను ప్రొహిబిటెడ్ లిస్టునుంచి తొలగిస్తాం
### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

22ఎ నిషేధిత భూముల లిస్టుపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. పొరపాటు కొందరు ప్రైవేట్ వ్యక్తులు భూములు 22ఏ నిషేధిత భూముల లిస్టులో పడ్డాయి.. ఇది మా అధికారుల తప్పిదమే.. ఆందోళన చెందాల్సిన అసవరం లేదు.. ప్రభుత్వం ఎవరి భూములను లాక్కోదు..త్వరలో ఆ భూములను ప్రొహిబెటెడ్ లిస్టు నుంచి తొలగిస్తామని మంత్రి స్పష్టం చేశారు.సోమవారం (ఆగస్టు 17) 22ఏ నిషేధిత భూముల లిస్టుపై మంత్రి పొంగులేటి ప్రెస్ మీట్ పెట్టి క్లారిటీ ఇచ్చారు. తమ భూములను 22ఏ నిషేధిత భూముల లిస్టులో పెట్టారని హైదరాబాద్ సిటీ సహా రంగారెడ్డి, మేడ్చల్ నుంచి మొత్తం 757 మంది ఫిర్యాదు చేశారని అన్నారు.వీటిలో ఎక్కువగా మేడ్చల్ నుంచి 511 అప్లికేషన్లు, రంగారెడ్డి జిల్లాలో 148 అప్లికేషన్లు వచ్చాయన్నారు. అల్విన్ కాలనీలోనూప్రైవేట్ వ్యక్తుల భూములు 22ఏ లో పడ్డాయన్నారు. సబ్ రిజిస్ట్రార్ స్థాయి నుంచి స్థాయి వరకు రివ్యూ చేసి గ్రౌండ్ రియాలటి ఏమిటనది తెలుసుకున్నాం.. కొందరు ప్రైవేట్ వ్యక్తుల భూములు 22ఏ నిషేధిత భూముల లిస్టులపడ్డాయని గుర్తించామన్నారు పొంగులేటి.ఫిర్యాదు దారుల 510 అప్లికేషన్లలో 320 అప్లికేషన్లు ఖూజ కి సంబంధించినవి..జూణ క్లియర్ చేసిన అప్లికేషన్లు రిజనబుల్ అయినవే..జూణ క్లియర్ అయిన వాళ్ల భూములు కూడా ప్రొహిబిటెడ్ లిస్టులో పడ్డాయి. ముమ్మాటికీ ఇది మా అధికారుల తప్పే..



# ఆడబిడ్డలకు భరోసా ఏదీ

### కళ్యాణలక్ష్మిపై ఎందుకీ మౌనం
### మండిపడ్డ మాజీమంత్రి పువ్వాడ అజయ్

2

## ఆలోచన..ఆచరణ
# కెసిఆర్‌ది

### ప్రచారం..ఫలితం మాత్రం కాంగ్రెస్‌ది
### సనత్‌నగర్ టిమ్స్‌పై హరీష్ రావు విమర్శలు

ఆలోచన, ఆచరణ కేసీఆర్‌ది అయితే.. ప్రచారం కాంగ్రెస్‌ది అన్నట్లుగా ఉందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు రేవంత్ రెడ్డి నియామక పత్రాలు ఇచ్చినట్టే.. కేసీఆర్ ప్రారంభించిన టిమ్స్ హాస్పిటల్స్ ప్రారంభోత్సవాల పేరుతో కాంగ్రెస్ ప్రచారం చేసుకుంటోందని విమర్శించారు. సనత్‌నగర్‌లోని టిమ్స్ హాస్పిటల్ ప్రారంభోత్సవంపై ఆయన స్పందించారు. డేట్లు, డెడ్‌లైన్లు మార్చుకుంటూ పోయి, చివరకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తున్న దవాఖానలో కూడా పూర్తిస్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురాకపోవడం శోచనీయమన్నారు.



## టివికె మంత్రుల అవినీతి బాగోతం

### లంచాలు డిమాండ్ చేస్తున్నారన్న అన్నామలై

చెన్నై,

తమిళనాడు ముఖ్యమంత్రి, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్ ప్రభుత్వంపై మాజీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై సంచలన ఆరోపణలు చేశారు. ప్రభుత్వ టెండర్లు దక్కించుకునే కాంట్రాక్టర్ల నుంచి కొందరు మంత్రులు కమీషన్లు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. ఇందుకు సంబంధించిన ఆడియో రికార్డులు తన వద్ద ఉన్నాయని పేర్కొన్నారు. అన్నామలై తాజా వ్యాఖ్యలు తమిళనాడు రాజకీయాలను ఒక్కసారిగా వేడెక్కించాయి. చెన్నైలో నిర్వహించిన పర్యావరణ అవగాహన కార్యక్రమంలో అన్నామలై పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులపై కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి విజయ్ అవినీతికి వ్యతిరేకంగా స్పష్టమైన వైఖరితో ఉన్నారని, కానీ కొందరు మంత్రుల వ్యవహారశైలి అందుకు విరుద్ధంగా ఉందని ఆరోపించారు. గతంలో కీలక టెండర్ల విషయంలో కమిషన్ల డిమాండ్లు లేవని, ఇప్పుడు కొందరు మంత్రులు కాంట్రాక్టర్ల నుంచి వాటాలు అడుగుతున్నారని విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో తాము డబ్బులు ఖర్చు చేశామని చెబుతూ.. కాంట్రాక్టర్ల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నారని అన్నామలై ఆరోపించారు. రెండు శాతం ఇవ్వాలని, మూడు శాతం ఇవ్వాలని, అవసరమైతే నాలుగు శాతం ఇవ్వాలని అడుగుతున్నట్లుగా ఆడియో రికార్డులు తన వద్ద ఉన్నాయని అన్నారు.



## ఎన్‌టిఏ తప్పులకు
# విద్యార్థుల మూల్యం

### సోషియాలజీ, ఇంగ్లీష్ పరీక్షల రద్దు దారుణం
### మండిపడ్డ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ

2

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తీరుపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోమారు ఆగ్రహం వ్యక్తం చేశారు. యూజీసీ-నెట్ పరీక్షలో సోషియాలజీ, ఇంగ్లిష్, కామర్స్ పరీక్షలను రద్దు చేసి సెప్టెంబర్‌లో మళ్లీ నిర్వహించాలని ఎన్‌టీఏ నిర్ణయించడంపై రాహుల్ గాంధీ ఫైర్ అయ్యారు. ఎన్‌టీఏ తప్పులకు వేలాది మంది విద్యార్థులు మూల్యం చెల్లించాల్సి వస్తోందని విమర్శించారు. ఎక్స్ వేదికగా స్పందించిన రాహుల్ గాంధీ.. 'మోదీజీ.. మీ ఎన్‌టీఏ ఏం చేసిందో చూడండి. జూన్ 22 నుంచి 30 వరకు సోషియాలజీ, ఇంగ్లిష్, కామర్స్ యూజీసీ-నెట్ పరీక్షలు జరిగాయి. దాదాపు రెండు నెలల తర్వాత ప్రశ్నపత్రాల్లో లోపాలు, గత ప్రశ్నల పునరావృతం కారణంగా ఈ మూడు పరీక్షలను ఎన్‌టీఏ రద్దు చేసింది.



2

# సుప్రీంలో రాహుల్‌కు ఊరట

## ఇక మండలస్థాయిలోనే
# ప్రజావాణి ఫిర్యాదులు

ప్రజల సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపట్టిన ప్రజావాణి కార్యక్రమాన్ని గోవిందరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మంత్రి సీతక్క సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వివిధ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు.



2

# విద్యార్థులను కలవండి.. చర్చించండి

2



# బీహార్ అశోక్‌ధామ్ ఆలయంలో తొక్కిసలాట

### ఏడుగురు భక్తుల దుర్మరణం



పాట్నా, అక్షరకలం ప్రతినిధి

బిహార్‌లో విషాదం చోటుచేసుకుంది. లఖిసరాయ్ జిల్లాలోని అశోక్‌ధామ్ ఆలయంలో సోమవారం తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. శ్రావణమాసం సోమవారం కావడంతో ఈ శివాలయానికి భారీగా భక్తులు తరలివచ్చారు. అయితే వారి మధ్యలో ఒక ఎలక్ట్రిక్ వైర్ తెగిపడిపోవడంతో ఒక్కసారిగా భయపడిపోయారు. షాక్ కొడుతుందనే ఆందోళనతో అక్కడినుంచి బయటకు పరిగెత్తే క్రమంలో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో గాయపడినవారిని సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదంపై ముఖ్యమంత్రి సమ్రాట్ చౌధరీ దిగ్భ్రం÷–రతి వ్యక్తంచేశారు. క్షతగాత్రులకు సత్వర చికిత్స అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలు రూ.4 లక్షల పరిహారం ప్రకటించారు.భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి వచ్చారు. దానికి తగ్గట్టే మేం ఏర్పాట్లు చేశాం. భయాందోళన కారణంగా వారు పరిగెత్తడంతో బారికేడ్లు పడిపోయాయి. దాంతో ఒకరిపై ఒకరు పడిపోయారు. ఈ ఘటనకు ఎలక్ట్రిక్ వైర్ కారణంగా తెలుస్తోంది. ధ్రువీకరించుకున్న తర్వాతే పూర్తి వివరాలు వెల్లడిస్తామని లఖిసరాయ్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ శైలేంద్ర కుమార్ వెల్లడించారు.

# బెంగాల్ తారాపీఠ్ హోటల్‌లో మంటలు

### మంటు క్షణాల్లో వ్యాపించడంతో ఏడుగురు మృతి

### నిద్రలో ఉండగా తెల్లవారు జామున ప్రమాం



కోల్‌కతా, అక్షరకలం ప్రతినిధి

పశ్చిమ బెంగాల్ లోని బీర్‌భూమ్ జిల్లా తారాపీఠ్‌లో ఒక హోటల్‌లో మంటలు చెలరేగడంతో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. సోమవారం తెల్లవారుజామున గ్రౌండ్‌ఫ్లోర్‌లోని హోటల్ రిసెప్షన్‌లో ఈ మంటలు మొదలయ్యాయి. క్షణాల్లోనే భవనమంతా వ్యాపించాయి. అప్పుడు అతిథులంతా నిద్రలో ఉన్నారు. ఈ ఘటనలో పలువురు గాయపడ్డారు. ఓ నాలుగు అంతస్తుల హోటల్ భవనంలో ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగి ఏడుగురు సజీవ దహనం కాగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈరోజు తెల్లవారుజామున సుమారు 4 గంటల ప్రాంతంలో హోటల్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఏసీ యూనిట్లలో సాంకేతిక లోపం కారణంగా మంటలు వ్యాపించాయి. భారీగా మంటలు చెలరేగడంతో గ్రౌండ్ ఎ÷–లోర్ మొత్తం క్షణాల్లోనే పొగ అలుముకుంది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన అక్కడికి చేరుకున్న సహాయక బృందాలు.. స్థానికులతో కలిసి రక్షణ చర్యలు చేపట్టారు. ÷ర్ ఇంజిన్లతో మంటలను అదుపు చేసి మృతులను, గాయపడిన వారిని రాంపూర్‌హాట్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. కాగా, బాధితులంతా ప్రసిద్ధ కాళీ ఆలయాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులుగా తెలుస్తోంది. అగ్నిప్రమాద ఘటనపై కోల్‌కతాకు చెందిన ఓ బాధిత మహిళ అతిథి స్పందించారు. హోటల్ మొత్తం పొగతో నిండిపోయిందని, దాని వల్ల చాలా మంది తప్పించుకోలేక పోయారని తెలిపారు. అలాగే, పలువురు శ్వాస తీసుకోవడంలోనూ ఇబ్బంది పడ్డారని వెల్లడించారు. బయటకు వచ్చేందుకు దారీ కనిపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు, ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హోటల్‌లో కనీస అగ్నిమాపక భద్రతా చర్యలు లేవని ప్రాథమిక దర్యాప్తులో తేల్చారు. ÷ర్ అలారం కూడా పనిచేయలేదని పేర్కొన్నారు. బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# బీహార్ ఆలయ తొక్కిసలాట ఘటన

### తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,

బిహార్ లఖిసరాయ్‌లోని అశోక్ ధామ్ ఆలయం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతికి గురయ్యారు. తొక్కిసలాటలో ఏడుగురు మృతి చెందడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రధాని పోస్టు చేశారు. బిహార్‌లోని లఖిసరాయ్‌లో జరిగిన తొక్కిసలాటలో భక్తులు ప్రాణాలు కోల్పోవడం తీవ్రంగా కలచివేసింది. ఈ దుఃఖ సమయంలో మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాను. బాధితులకు స్థానిక యంత్రాంగం సహాయం అందిస్తోంది’ అని ప్రధాని మోదీ అన్నారు. మరోవైపు, బాధితులకు బిహార్ ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించింది. మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ప్రమాదం గురించిన వివరాలను లఖిసరాయ్ జిల్లా మేజిస్ట్రేట్ శైలేంద్ర కుమార్ వెల్లడించారు. శ్రావణ మాసం సందర్భంగా జలాభిషేకం చేసేందుకు వేలాది మంది భక్తులు అశోక్ ధామ్ ఆలయానికి చేరుకున్నట్లు తెలిపారు. దర్శనం కోసం మహిళలు, పురుషులు రెండు క్యూ లైన్లలో నిలబడి ఉండగా.. పురుషుల క్యూ లైన్‌కు సమీపంలో విద్యుత్ స్తంభం అకస్మాత్తుగా కూలిపోయిందన్నారు. స్తంభానికి ఉన్నది కేబుల్ వైర్ అయినప్పటికీ.. విద్యుత్ వైర్ అనే పుకారు క్షణాల్లో వ్యాపించిందని పేర్కొన్నారు. దీంతో తొక్కిసలాట జరిగిందని తెలిపారు. రెండు నిమిషాల వ్యవధిలో ఏడుగురు మృతి చెందగా.. దాదాపు 12 మందికి పైగా గాయపడినట్లు జిల్లా మేజిస్ట్రేట్ పేర్కొన్నారు. బాధితులను వెంటనే చికిత్స నిమిత్తం సదర్ ఆస్పత్రికి తరలించినట్లు వెల్లడించారు. మృతులు, గాయపడిన వారి వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు.

# ఆలోచన..ఆచరణ కెసిఆర్‌ది

## ప్రచారం..ఫలితం మాత్రం కాంగ్రెస్‌ది

## సనత్‌నగర్ టిమ్స్‌పై హరీష్ రావు విమర్శలు



హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ఆలోచన, ఆచరణ కేసీఆర్‌ది అయితే.. ప్రచారం కాంగ్రెస్‌ది అన్నట్లుగా ఉందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు రేవంత్ రెడ్డి నియామక పత్రాలు ఇచ్చినట్టే.. కేసీఆర్ ప్రారంభించిన టిమ్స్ హాస్పిటల్స్ ప్రారంభోత్సవాల పేరుతో కాంగ్రెస్ ప్రచారం చేసుకుంటోందని విమర్శించారు. సనత్‌నగర్‌లోని టిమ్స్ హాస్పిటల్ ప్రారంభోత్సవంపై ఆయన స్పందించారు. డేట్లు, డెడ్‌లైన్లు మార్చుకుంటూ పోయి, చివరకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తున్న దవాఖానలో కూడా పూర్తిస్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురాకపోవడం శోచనీయమన్నారు. వెయ్యి కోట్ల రూపాయలతో నిర్మించిన హాస్పిటల్‌ను కేవలం ఓపీ సేవలకే పరిమితం చేయడం సిగ్గుచేటన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పేరు మార్చినంత సులువుగా హాస్పిటల్ కట్టిన చరిత్ర మార్చలేవన్నారు. హైదరాబాద్‌కు మూడు వైపులా మూడు టిమ్స్ హాస్పిటల్స్ (అల్వాల్, సనత్‌నగర్, ఎల్బీనగర్) ఏర్పాటు చేసి, పేదలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించాలన్నది కేసీఆర్ ఆలోచన. కరోనా తర్వాత భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని, వందేళ్ల ముందు చూపుతో కేసీఆర్ ÷ఎఓ÷ాలకు రూపకల్పన చేశారన్నారు. 2022 ఏప్రిల్ 26న ఒకేరోజు మూడు ప్రభుత్వ మల్టీ స్పెషాలిటీ దవాకానలకు శంకుస్థాపన చేసి చరిత్ర సృష్టించారు. ప్రణాళిక కేసీఆర్‌ది.. శంకుస్థాపన కేసీఆర్‌ది.. నిధులు విడుదల చేసింది కేసీఆర్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. ఒక్కో ఆసుపత్రి వెయ్యి పడకల సామర్థ్యంతో తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ పేరుతో నిర్మించే మూడింటి నిర్మాణానికి రూ.2,679 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో శరవేగంగా సాగిన పనులు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నత్తనడకన సాగాయి. సకాలంలో పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. మూడున్నరేళ్ల సుదీర్ఘ కాలంలో పూర్తిస్థాయి సదుపాయాలు కల్పించకుండా, కేవలం ప్రచారం కోసం నేడు ÷ఎఓ÷ా సనత్‌నగర్‌ను ప్రారంభిస్తున్నారు. కనీసం హాస్పిటల్‌కు నీటి సరఫరా కూడా కల్పించలేదు అంటే పేదల వైద్యం పట్ల వీరికి ఉన్న శ్రద్ధ ఏమిటో అర్థం అవుతుంది. కేసీఆర్ పూర్తి ఉచితంగా వైద్య సేవలు అందించాలని ఆలోచిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పేదల నుంచి ఫీజులు వసూలు చేయాలని నిర్ణయించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కండ్లు తెరవండి. కేసీఆర్ ఎంతో ముందుచూపుతో మొదలు పెట్టిన టిమ్స్, వరంగల్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పేదల నుంచి ఎలాంటి రుసుము వసూలు చేయకుండా పూర్తి ఉచితంగా వైద్య సేవలు అందించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.

# ఎన్‌టిఏ తప్పులకు విద్యార్థుల మూల్యం

### సోషియాలజీ, ఇంగ్లీష్ పరీక్షల రద్దు దారుణం

### మండిపడ్డ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తీరుపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోమారు ఆగ్రహం వ్యక్తం చేశారు. యూజీసీ–నెట్ పరీక్షలో సోషియాలజీ, ఇంగ్లిష్, కామర్స్ పరీక్షలను రద్దు చేసి సెప్టెంబర్‌లో మళ్లీ నిర్వహించాలని ఎన్‌టీఏ నిర్ణయించడంపై రాహుల్ గాంధీ ఫైర్ అయ్యారు. ఎన్‌టీఏ తప్పులకు వేలాది మంది విద్యార్థులు మూల్యం చెల్లించాల్సి వస్తోందని విమర్శించారు. ఎక్స్ వేదికగా స్పందించిన రాహుల్ గాంధీ.. 'మోదీజీ.. మీ ఎన్‌టీఏ ఏం చేసిందో చూడండి. జూన్ 22 నుంచి 30 వరకు సోషియాలజీ, ఇంగ్లిష్, కామర్స్ యూజీసీ–నెట్ పరీక్షలు జరిగాయి. దాదాపు రెండు నెలల తర్వాత ప్రశ్నపత్రాల్లో లోపాలు, గత ప్రశ్నల పునరావృతం కారణంగా ఈ మూడు పరీక్షలను ఎన్‌టీఏ రద్దు చేసింది. ఎన్‌టీఏ నిర్ణయం వల్ల ఏళ్ల తరబడి పరీక్షకు సిద్ధమైన వేలాది మంది అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేసుకోవడం, ఫీజులు చెల్లించడం, దూర ప్రాంతాల్లోని పరీక్ష కేంద్రాలకు ప్రయాణించాల్సి వస్తోంది. తప్పు చేసింది ఎన్‌టీఏ.. కానీ, శిక్ష అనుభవించేది మాత్రం విద్యార్థులా?' అని రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పరీక్షా వ్యవస్థ విద్యార్థులను దోపిడీ చేసే వ్యవస్థగా మారిందని రాహుల్ ఆరోపించారు. దేశంలో సరైన పరీక్షా వ్యవస్థ లేదంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాను కోటా, డెహ్రాడూన్, ప్రయాగ్‌రాజ్‌లలో ఇదే విషయాన్ని ప్రస్తావించానన్నారు. 'ఇది విద్యా వ్యవస్థ కాదు.. డబ్బు, కాలం, మానసిక ఆరోగ్యం, ఆత్మవిశ్వాసాన్ని తీసుకుని చివరికి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వని వ్యవస్థగా మారింది' అని రాహుల్ విమర్శలు గుప్పించారు. యూజీసీ–నెట్ ప్రశ్నపత్రాలు పరీక్షకు ముందే లీకయ్యాయా? అని రాహుల్ గాంధీ సందేహం వ్యక్తం చేశారు. ఈ ప్రశ్నకు ఎన్‌టీఏ ఎందుకు సమాధానం చెప్పడం లేదని ప్రశ్నించారాయన. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా మొదటి అడుగు మాత్రమేనన్న రాహుల్ గాంధీ.. ఎన్‌టీఏ అధికారులపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 'సెప్టెంబర్‌లో మళ్లీ పరీక్ష రాయనున్న ప్రతి విద్యార్థికి చెబుతున్నా.. మీరు సమస్య కాదు. పరీక్షను నిర్వహించలేని వ్యవస్థను ప్రధాని మోదీ ప్రభుత్వం నిర్మించింది. ఆ వ్యవస్థ చేసిన తప్పులకు ఇప్పుడు విద్యార్థులనే బాధ్యులుగా చేస్తోంది. మీ విలువైన సంవత్సరాలు వృథా అవుతున్నాయి. దీనిపై మోదీ సమాధానం చెప్పే వరకు మేము ప్రశ్నిస్తూనే ఉంటాం' అని రాహుల్ గాంధీ అన్నారు.

# సుప్రీంలో రాహుల్‌కు ఊరట

### ఆదాయిని మించిన ఆస్తుల కేసులో విచారణ నిలిపివేత

న్యూఢిల్లీ,

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణల కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ వ్యవహారంపై అలహాబాద్ హైకోర్టులో కొనసాగుతున్న విచారణను తదుపరి ఆదేశాలు వచ్చే వరకు నిలిపివేయాలని ఆదేశించింది. అలాగే ఈ కేసులో సీబీఐ, ఈడీ ఎలాంటి నివేదికను ప్రస్తుతం అలహాబాద్ హైకోర్టుకు సమర్పించకూడదని స్పష్టం చేసింది. రరాహుల్ గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జాయ్‌మాల్య బాగ్చి, వి. మోహనాలతో కూడిన ధర్మాసనం విచారించింది. అలహాబాద్ హైకోర్టు ఇప్పటికే ఈ కేసులో తదుపరి విచారణను ఆగస్టు 20న చేపట్టనుంది. అయితే హైకోర్టు విచారణను తదుపరి ఆదేశాల వరకు వాయిదా వేయాలని తాజాగా సుప్రీంకోర్టు ఆదేశించింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తమ దర్యాప్తు లేదా పరిశీలనకు సంబంధించిన ఎలాంటి నివేదికను హైకోర్టుకు సమర్పించకుండదని పేర్కొంది. రాహుల్ గాంధీ ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారని కర్ణాటకకు చెందిన బీజేపీ కార్యకర్త విఘ్నేశ్ శిశిర్ చేసిన ఫిర్యాదు ఆధారంగా ఈ వ్యవహారం అలహాబాద్ హైకోర్టుకు వెళ్లింది. రాహుల్ గాంధీ ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలను పరిశీలించాలని సీబీఐ, ఈడీకి హైకోర్టు గతంలో సూచించింది. ఈ ఆదేశాలను రాహుల్ గాంధీ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. అంతేకాకుండా ఈ కేసు విచారణను అలహాబాద్ హైకోర్టు నుంచి ఢిల్లీ హైకోర్టుకు బదిలీ చేయాలని ప్రత్యేక పిటిషన్ కూడా దాఖలు చేశారు.

# ఇక మండలస్థాయిలోనే ప్రజావాణి ఫిర్యాదులు

### గోవిందరావుపేటలో ప్రారంభించిన సీతక్క

ములుగు,

ప్రజల సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపట్టిన ప్రజావాణి కార్యక్రమాన్ని గోవిందరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మంత్రి సీతక్క సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వివిధ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. గతంలో ప్రజలు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రతి సోమవారం ములుగు జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేదని మంత్రి తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి మండల కేంద్రంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇకపై గోవిందరావుపేట మండల ప్రజలు సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానిక అధికారులకు దరఖాస్తులు అందజేయవచ్చని తెలిపారు. ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల సమస్యలను స్వీకరించి, పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని మంత్రి సీతక్క సూచించారు. ఎమ్మార్వో సృజన్‌కుమార్, ఎంపీడీవో వరుణ్‌కుమార్‌లు ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను సంబంధిత శాఖలకు పంపించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎమ్మార్వో సృజన్‌కుమార్, ఎంపీడీవో వరుణ్‌కుమార్, వ్యవసాయ అధికారి జితేందర్, మండల విద్యాధికారి దివాకర్, మార్కెట్ చైర్మన్ కళ్యాణి, గ్రంథాలయ చైర్మన్ రవిచందర్, గోవిందరావుపేట మండల సహకార సంఘం చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, పస్రా సర్పంచ్ సుమలతతో పాటు వివిధ శాఖల అధికారులు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులను కలవండి..చర్చించండి

### జార్ఖండ్ సిఎం సోరెన్‌కు రాహుల్ లేఖ

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

జార్ఖండ్‌లో ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షల్లో అవకతవకలు జరిగాయంటూ విద్యార్థులు చేపట్టిన ఆందోళనపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులను స్వయంగా కలిసి వారి సమస్యలను వినాలని జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను కోరారు. ఈ మేరకు ఆగస్టు 14న సోరెన్‌కు రాహుల్ గాంధీ లేఖ రాశారు. జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ , జార్ఖండ్ స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ నిర్వహించిన నియామక పరీక్షల్లో అవకతవకలు, ప్రశ్నపత్రాల లీక్, నియామక ప్రక్రియలో పారదర్శకత లోపించిందంటూ విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. రాంచీలో కొనసాగుతున్న ఈ నిరసనలు సోమవారం నాటికి 24వ రోజుకు చేరుకున్నాయి. విద్యార్థుల ఆందోళన ఇప్పటివరకు శాంతియుతంగానే సాగుతోందని, వారి డిమాండ్లు న్యాయమైనవని రాహుల్ గాంధీ తన లేఖలో పేర్కొన్నారు . గత కొన్ని నెలలుగా దేశవ్యాప్తంగా ప్రశ్నపత్రాల లీకులు, విద్యా వ్యవస్థలో అవకతవకలకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులకు కాంగ్రెస్ మద్దతు ప్రకటించింది (ఏఠజీసీఠజీనిట ।లీజీప సనీలి). జార్ఖండ్‌లోని పరిస్థితి మరింత తీవ్రతరం కాకుండా చూడటానికి ముఖ్యమంత్రి స్వయంగా విద్యార్థులను కలిసి వారి ఆందోళనలను వినాలి. సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలి’ అని రాహుల్ తన లేఖలో పేర్కొన్నారు.

# ఆడబిడ్డలకు భరోసా ఏదీ

### కళ్యాణలక్ష్మిపై ఎందుకీ మౌనం

### మండిపడ్డ మాజీమంత్రి పువ్వాడ అజయ్

ఖమ్మం,

సంక్షేమాన్ని సంక్షోభంలోకి నెట్టే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరి స్తోందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విమర్శించారు. పేదింటి ఆడబిడ్డలకు ఆర్థిక భరోసా కల్పించే కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సంక్షేమ పథకాలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న ఉదాసీనతకు నిదర్శనమని ఆయన అన్నారు. ఆడబిడ్డ భారం కాదు.. భరోసా అనే భావనకు గత కేసీఆర్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా రూపం ఇచ్చిందని అన్నారు. పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహం ఆర్థిక భారంగా మారకుండా అండగా నిలిచిన ఈ పథకాలను నిర్వీర్యం చేయడానికి కుట్రలు చేసినా లేదా రద్దు చేసే ప్రయత్నాలు చేస్తే తెలంగాణ ఆడబిడ్డలు, వారి కుటుంబాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని పువ్వాడ హెచ్చరించారు. కల్యాణలక్ష్మి అంశం హైకోర్టు పరిధిలో ఉన్న సమయంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరు అనేక అనుమానాలకు తావిస్తోందని హైకోర్టు నాలుగుసార్లు గడువు ఇచ్చినా ప్రభుత్వం కౌంటర్ ఎందుకు దాఖలు చేయలేదని ప్రశ్నించారు. పేదింటి ఆడబిడ్డల ప్రయోజనాలకు సంబంధించిన కీలకమైన అంశంలో ప్రభుత్వం సరైన వాదనలు ఎందుకు వినిపించలేకపోయిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# కళ్యాణలక్ష్మిని అటకెక్కించే యత్నం

### ఇచ్చిన హామీలపై నోరుమెదపని ప్రభుత్వం

### మండిపడ్డ మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి

నిజామాబాద్,

బకల్యాణలక్ష్మి అంశం హైకోర్టు పరిధిలో ఉన్న సమయంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరు అనేక అనుమానాలకు తావిస్తోందని హైకోర్టు నాలుగుసార్లు గడువు ఇచ్చినా ప్రభుత్వం కౌంటర్ ఎందుకు దాఖలు చేయలేదని మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రశ్నించారు. పేదింటి ఆడబిడ్డల ప్రయోజనాలకు సంబంధించిన కీలకమైన అంశంలో ప్రభుత్వం సరైన వాదనలు ఎందుకు వినిపించలేక పోయిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని వేముల ప్రశాంత్‌రెడ్డి విమర్శించారు. మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి సర్కార్‌పై అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి మొదలైందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజాసంక్షేమం తిరిగి గాడిన పడాలంటే కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని స్పష్టం చేశారు. ఎన్నికల వేళ మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని, పింఛన్లను రూ.2000 నుంచి రూ.4 వేలకు పెంచుతామని, రూ.500లకే గ్యాస్ సిలిండర్, కళ్యాణలక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులైనా ఒక్క హామీని కూడా సంపూర్ణంగా నెరవేర్చలేకపోయిందని మండిపడ్డారు. వ్యవసాయంపై ఆధారపడిన గిరిజనులు, సాధారణ రైతులకు రేవంత్ సర్కార్ తీరని అన్యాయం చేస్తున్నదని ఆరోపించారు. రూ.2లక్షల రుణమాఫీ సగం మంది రైతులకు కూడా అందలేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నిరంతరాయంగా అందిన రైతుబంధును రూ.15 వేలకు పెంచుతామని చెప్పి ఉన్న రూ. 10వేలను కూడా సక్రమంగా ఇవ్వకుండా ఎగ్గొట్టి రైతులను ఆగం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలు ప్రతిరోజూ గుర్తు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గతంలో ఫోన్ చేయగానే పొలాల వద్దకే ఎరువులు చేరే పరిస్థితి ఉండేదని గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో యాప్‌ల పేరుతో రైతులను గందరగోళానికి గురి చేస్తున్నారని ఆరోపించారు. యూరియా, ఎరువుల కోసం అన్నదాతలు రోడ్లపై నిలబడాల్సిన దుస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తంచేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సరైన నిర్వహణ లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. క్వింటాలుకు 10 కిలోల వరకు తరుగు తీస్తూ రైతుల శ్రమను దోచుకుంటున్నారని మండిపడ్డారు.

# ప్రభుత్వంపై భగ్గుమన్న బిఆర్ఎస్ నాయకులు

**సంక్షేమ పథకాలు కొనసాగించాలని నిరసన**

**కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం అందించాలి**

**తహశీల్దార్ కు వినతి పత్రం అందించిన గులాబి నేతలు**

**జమ్మికుంట, ఆగస్టు 18 (అక్షర కలం) :**

తెలంగాణ రాష్ట్రం లో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లాంటి సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేసే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని అలాంటి ప్రయత్నాలు ఉపసంహరించు కొని పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలని జమ్మికుంట తహశీల్దార్ కార్యాలయం ముందు బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేసి తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు... హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కే డి సి సి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్ ఆధ్వర్యంలో సుమారు 200 మంది బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై వ్యతిరేక నినాదాలు చేస్తూ సంక్షేమ పథకాల అమలు చేయాలని నిరసిస్తూ భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ కేడిసిసి బ్యాంక్



వైస్ చైర్మన్ పింగళి రమేష్ పిఎసిఎస్ చైర్మన్ పొన్నగంటి సంపత్ లు మాట్లాడుతూ... ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ పేదింటి ఆడబిడ్డల పెళ్లికి మేనమామ కట్నం కింద లక్ష రూపాయలను కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం పేరుతో అందించి ఎంతో మంది కుటుంబాల్లో వెలుగులు నింపారని తెలిపారు. అలాంటి పథకాన్ని నిర్వీర్యం చేస్తూ ఆ పథకాలు తీసివేయాలన్న ఆలోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఇది దిక్కుమాలిన చర్యని వారు ఆరోపించారు. గత ఎన్నికల ముందు కళ్యాణ లక్ష్మి పథకం తో పాటు తులం బంగారం అందిస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఇచ్చిన హామీని నెరవేర్చుకోలేదని వారు మండిపడ్డారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలు నెరవేర్చాలని 420 హామీలు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని కాల్చివేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు సురేందర్రావు మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు వెంకటరెడ్డి మాజీ కోఆప్షన్ మెంబర్ మహమ్మద్ రఫీ కౌన్సిలర్లు పొన్నగంటి రాము డాక్టర్ కేసురంజన్ వేణుగోపాలరావు తో పాటు నాయకులు మాజీ ఎంపీటీసీ తోట లక్ష్మణ్ మనోహర్ రావు పర్లపెల్లి రమేష్ పాతకాల రమేష్ గాజుల భాస్కర్ బీసీ సంఘం మాజీ మండల అధ్యక్షుడు వజ్జపల్లి శ్రీనివాస్ బిట్ల రాజేందర్ రాచపల్లి వంశీ గరిగంటి శ్రీనివాస్ తో పాటు పలువురు టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులపై ప్రధాని మోదీ ఫొటో ముద్రించాలి

**గద్వాల్ టౌన్ అక్షరకలం:**

తెలంగాణ ప్రభుత్వం జారీ చేస్తున్న కొత్త స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫొటోను ముద్రించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు సోమవారం గద్వాలలో నిరసన చేపట్టారు. జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకున్న నాయకులు, కార్యాలయం ఎదుట నిరసన అనంతరం కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా పేదలకు ఉచితంగా ఆహార ధాన్యాలు అందిస్తోందన్నారు. రేషన్ పంపిణీలో కేంద్ర ప్రభుత్వ వాటా గురించి ప్రజలకు స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రం అందిస్తున్న



ఉచిత రేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వడం లేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఉచిత రేషన్ వివరాలు ప్రజలకు తెలిసేలా రేషన్ కార్డులపై ముద్రించాలని డిమాండ్ చేశారు. రేషన్ కార్డులపై కాంగ్రెస్ నేతల ఫొటోలు ముద్రించే బదులు, కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని కూడా గుర్తించాలని కోరారు. తమ డిమాండ్‌ను ప్రభుత్వం పట్టించుకోకపోతే ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామచంద్రరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శులు రవి కుమార్ ఎక్బోటే, శ్యామ్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు బలిగేరా నల్లారెడ్డి, దామ నాగరాజు, బాలేశ్వర్ రెడ్డి, జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు సమత మధుగౌడ్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు దరూర్ కిష్టన్న, పట్టణ అధ్యక్షురాలు జయశ్రీ నరసింహ, కౌన్సిలర్లు కుమ్మరి శ్రీనివాసులు, శాలన్న, చంద్రశేఖర్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి పథకం కొనసాగించాలి.. రూ.1,00,116 సాయం ఇవ్వాలి

**గద్వాల్ టౌన్ అక్షర కలం:**

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను కొనసాగిస్తూ లబ్ధిదారులకు గతంలో అందించిన రూ.1,00,116 ఆర్థిక సాయాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గద్వాల జిల్లా కేంద్రంలో నిరసన చేపట్టారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి బాసు శ్యామల హనుమంతు నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ ఆధ్వర్యంలో నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి పాత బస్టాండ్ వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం ఆర్టీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఆందోళన నిర్వహించారు. అనంతరం న్యాయపు తహసీల్దార్ శివకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు



మాట్లాడుతూ.. పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహం ఆర్థిక భారం కాకూడదనే ఉద్దేశంతో తెలంగాణ ఏర్పడిన అనంతరం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రారంభించారని తెలిపారు. తొలుత రూ.51 వేలుగా ఉన్న ఆర్థిక సాయాన్ని రూ.1,00,116కు పెంచారని పేర్కొన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలకు సంబంధించిన జీవో 8 విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. పథకాలను కొనసాగించడంతో పాటు లబ్ధిదారులకు అందాల్సిన ఆర్థిక సాయాన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను తిరిగి పటిష్టంగా అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చిత్తరి మంజుల రాణి కిరణ్, కమ్మరి సునీత రాము, లత రామకృష్ణ, గువ్వల గోపాల్, చంటన్న, మోహన్ యాదవ్, నరసింహులు, కోటేష్,గంజిపేట రాజు, తదితరులు, వివిధ మండలాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన రోలర్ అండ్ ఇన్‌లైన్ హాకీ 2వ ఇండిపెండెన్స్ కప్-2026

**స్కేటర్ల అఫిలియేషన్ సమస్యను పరిష్కరించేందుకు చొరవ తీసుకుంటా: ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు.**

హైదరాబాద్ కరస్పాండెంట్ : ( అక్షర కలం, ఆగస్టు 17,) ఎల్.బి.నగర్ నియోజకవర్గంలోని వనస్థలిపురం ఏ టైప్ క్వార్టర్స్ దగ్గర వనస్థలి స్కేటింగ్ రింక్ (చెఫ్ క్వెస్ట్) వేదికగా నిర్వహించిన రోలర్ ఒ ఇన్‌లైన్ హాకీ 2వ ఇండిపెండెన్స్ కప్-




2026 క్రీడా స్ఫూర్తితో అత్యంత వైభవంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకాగా,తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ రాజగోపాల్,సంయుక్త కార్యదర్శి శ్రీ జి.అజయ్ గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ స్కేటర్ల క్రమశిక్షణ,క్రీడా స్ఫూర్తిని అభినందించారు. అలాగే స్కేటర్లు,తల్లిదండ్రుల చిరకాల కోరిక అయిన టి.ఆర్.ఎస్.ఎ అఫిలియేషన్ సమస్య పరిష్కారానికి తాను వ్యక్తిగతంగా చొరవ తీసుకుని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ డైరెక్టర్ సోనీ బాల దేవి గారిని కలిసి సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన సాంకేతిక కమిటీ ఛైర్మన్ శ్రీ సత్య,ఉపాధ్యక్షులు శ్రీ అబ్దుల్ ఖురేషి, వట్టి శ్రీను, శ్రీ ముస్తఫా, శ్రీ అహ్మద్, శ్రీ అఫీజ్, శ్రీ సిద్దిక్, శ్రీ కోమల్, శ్రీ ఆకాష్ సేవలను నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా నిర్వహణ కమిటీ సభ్యులు శ్రీ సాయి (రాజు), శ్రీ వంశీ గార్ల కృషిని కొనియాడారు. ఈ టోర్నమెంట్‌ను విజయవంతం చేసిన స్కేటర్లు,తల్లిదండ్రులు,కోచ్‌లు,తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ అధికారులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో టంగుటూరి నాగరాజు ఛైర్మన్,నిర్వహణ కమిటీ తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ తదితరులు పాల్గొన్నారు.

## మరికల్ మండల కేంద్రంలో భారీ ధర్నా:

**అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి,( ఆగస్టు,17)**

మరికల్ మండల కేంద్రంలోని నేషనల్ హైవే--167 రహదారిపై కల్యాణ లక్ష్మి -- షాదీ ముబారక్ మరియు రైతు భీమా పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ భారీ ధర్నా నిర్వహించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతు భీమా పథకాలను ప్రభుత్వం ఎలాంటి జాప్యం లేకుండా కొనసాగించాలని నాయకులు డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ద్వారా ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా రైతు కుటుంబాలకు భరోసాగా ఉన్న రైతు భీమా పథకాన్ని కూడా కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ప్రజా సంక్షేమ పథకాలను కొనసాగించే వరకు పోరాటం కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు. అదేవిదంగా మరికల్ మండల స్థాయి ప్రజావాణి లో ఎంపిడిఓ పృద్విరాజ్ మరియు ఎం ఆర్ ఓ రాంకోటి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో




బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లంబడి తిరుపతయ్య తో పాటు హన్మి రెడ్డి ,కృష్ణారెడ్డి, హచ్చు శ్రీనివాసులు ,సురిటి చంద్రశేఖర్ , మతిన్, ఇబ్రహీంపట్నం రఘు, పెంట మీది నర్సింలు, ఎలిగండ్ల హుస్సేన్, రాకొండ రాజేందర్ రెడ్డి, తదితర రైతులు,మరికల్ మండల సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, వార్డ్ సభ్యులు,మాజీ ప్రజాప్రతినిధులు, యువకులు తదితరులు పాల్గొన్నారు. ఈ రాష్ట్రాలకు ఒక కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లంబడి తిరుపతయ్య తో పాటు హనుమ రెడ్డి కృష్ణారెడ్డి, అచ్చు శ్రీనివాసులు ,సురిటి శ్రీనివాసులు, చంద్రశేఖర్ , మతిన్, ఇబ్రహీంపట్నం రఘు, నర్సింలు, ఎలిగండ్ల హుస్సేన్, రాకుండ రాజేందర్ రెడ్డి, పెంట మీద నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల్లో అక్రమ నిర్మాణాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి.....- ప్రజావాణిలో దరఖాస్తు :

**అక్షర కలం,మరికల్ ప్రతినిధి, (ఆగస్టు,17)**

నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో గల చెరువులో అక్రమ నిర్మాణాలు చేసిన వాటిని తొలగించి చర్యలు



తీసుకోవాలని మరికల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంచరి హరీష్ కుమార్ మండల తహసిల్దార్ కు సోమవారం నాడు ధన్వాడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. మరికల్ గ్రామంలో గల ఎఫ్టిఎల్ బఫర్ ఏరియా నాలాపై అక్రమంగా నిర్మాణాలు చేసిన వాటిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించి తొలగించాలని ఆయన ప్రభుత్వ రెవెన్యూ శాఖ అధికారులను, ఇరిగేషన్ అధికారులను కోరారు. మరికల్ చెరువులో అక్రమ నిర్మాణాలు చేయడం వల్ల రాబోయే రోజుల్లో తాగునీరు, సాగునీరు ఇబ్బందులకు గురవుతున్నాయి. ఇట్టి విషయంపై సంబంధిత శాఖ అధికారులు స్పందించి వెంటనే చెరువు లోపల అక్రమ నిర్మాణాలు చేసిన వాటిని తొలగించాలన్నారు.

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం...ప్రజావాణి

**అక్షర కలం రంగారెడ్డి**



సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (136) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా రెవెన్యూ అధికారి శారద దేవి కి విన్న విస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ శారద దేవి మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ--60, ఇతర శాఖలు -76, మొత్తం దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బి. కేటగిరిలో సీట్లలో అక్రమాలపై చర్యలు తీసుకోవాలి:

**నవ తెలంగాణ విద్యార్థి పరిషత్ ( ఎన్ టి .వి.పి ):**



హైదరాబాద్ కరస్పాండెంట్ :( అక్షర కలం, ఆగస్టు 17,) ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలల్లో బి కేటగిరిలో ( మేనేజ్మెంట్ కోట) సీట్ల కోసం నిర్ణీత ఫీజులకు మించి భారీ మొత్తాలు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులపై టీఎస్ సి హెచ్ ఈ వెంటనే విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించిన కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని నవ తెలంగాణ విద్యార్థి పరిషత్ డిమాండ్ చేసింది. అదేవిధంగా అర్హత ఉన్న విద్యార్థుల పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని, రీయింబర్స్‌మెంట్ ఆలస్యం కారణంగా విద్యార్థులపై కళాశాలలు అదనపు ఆర్థిక భారం మోపకుండా చర్యలు తీసుకోవాలని కోరింది. బి కేటగిరీలో అడ్మిషన్లలో పూర్తి పారదర్శకత కల్పించాలని, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు అక్రమాలపై ఫిర్యాదు చేసేందుకు ప్రత్యేక ఫిర్యాదు వ్యవస్థ ఏర్పాటు చేయాలని నవతెలంగాణ విద్యార్థి పరిషత్ విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా టి ఎస్ సి హెచ్ ఈ చైర్మన్ బాల కిష్టా రెడ్డి గారిని కలిసి విద్యార్థుల సమస్యలను వివరించి, బి కేటగిరి సీట్లలో అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించిన కళాశాలలపై చర్యలు తీసుకోవాలని, అలాగే అర్హత ఉన్న విద్యార్థుల పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఎన్ టి వి పి నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నవ తెలంగాణ విద్యార్థి పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు సర్దార్ వినోద్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుర్ణగంటి రంజిత్ కుమార్, ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు రామకృష్ణ పాల్గొన్నారు.

## ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతి

**ఎస్సీ హాస్టళ్ల టెండర్ల అక్రమాలపై తక్షణ విచారణ చేపట్టాలి**

**యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి డిమాండ్**

**అక్షర కలం సిద్దిపేట ఆగష్టు 17:**

సిద్దిపేట జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ హాస్టళ్ల టెండర్ల అక్రమాలపై భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు సోమవారం అధికారికంగా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సీ సంక్షేమ వసతి గృహాల్లో నిత్యావసర సరుకుల టెండర్ల ప్రక్రియలో అధికారులు తీవ్ర అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన జూన్ నెలలోనే ముగియాల్సిన టెండర్ల వ్యవహారం నాలుగు నెలలు గడుస్తున్నా ఇంకా కొలిక్కి రాకపోవడం వెనుక అధికారుల స్వార్థ ప్రయోజనాలు దాగి ఉన్నాయని విమర్శించారు. ఆగస్టు నుండి ప్రారంభం కావాల్సిన టెండర్ల ప్రక్రియ పూర్తయినప్పటికీ కొత్తవారికి అనుమతులు మంజూరు చేయకుండా అధికారులు ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. పాత కాంట్రాక్టర్ల వద్ద నుంచి ముడుపులు తీసుకుంటూ వారినే కొనసాగించేందుకు యత్నిస్తున్నారని, కొత్తవారికి ఆర్డర్ కాపీ ఇవ్వాలంటే సంబంధిత అధికారులు భారీగా లంచాలు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. అధికారుల లంచాల కక్కుర్తి వల్ల హాస్టళ్లలోని పేద విద్యార్థులకు సకాలంలో నాణ్యమైన పౌష్టికాహారం అందక తీవ్ర ఇబ్బందులుపడుతున్నారని ఆవేదనవ్యక్తంచేశారు. అధికారులు వెంటనే పాత కాంట్రాక్టర్లను తొలగించి, కొత్తగా నిబంధనల ప్రకారం ఎంపికైన వారికి అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ తక్షణమే సమగ్ర విచారణ జరిపించి అవినీతి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో విద్యార్థులకు న్యాయం జరిగే వరకుయుఎస్ఎఫ్ఐఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐసిద్దిపేట జిల్లా కార్యదర్శి గుడికందుల రవి, జిల్లా నాయకులు సుదర్శన్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ సేవలు అమూల్యమైనవి

**జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగష్టు 17:**

లయన్స్ క్లబ్ మంచిర్యాల, గర్మిళ్ల ఆధ్వర్యంలో చేస్తున్న సమాజ సేవ అమూల్యమైనవని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ కొనియాడారు. జిల్లా కేంద్రమైన పట్టణంలోని గొల్లవాడ యూనియన్ ఆఫీస్ సమావేశ మందిరంలో లయన్స్ క్లబ్ మంచిర్యాల గర్మిళ్ల ఆధ్వర్యంలో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో సోమవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరై, శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 30 ఏళ్లు పైబడిన వారందరూ ప్రభుత్వ వైద్య సిబ్బంది వద్ద బిపి, షుగర్ పరీక్షలు తరచుగా చేయించుకోవాలని సూచించారు. మధుమేహం, రక్తపోటు నిర్ధారణ అయితే ప్రభుత్వం ఉచితంగా మందులు అందిస్తుందని తెలిపారు. ఈ శిబిరంలో మోతె బిందు ఆపరేషన్లకు అర్హులైన వారిని గుర్తించి, వారిని కరీంనగర్ రేకుర్తి కంటి దవాఖానకు తమ వాహనంలో తరలించి, ఉచితంగా ఆపరేషన్లు చేయించడం, అన్ని సౌకర్యాలు కల్పించడం చాలా గొప్ప విషయమని ప్రశంసించారు. ఈ సందర్భంగా కంటి పరీక్షలు చేసి, అద్దాలు అవసరమైన వారికి కంటి అద్దాల ఫ్రేమ్ లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సదానందం వెంకటేశ్వర్లు, లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గుర్రాల చక్రధర్ రావు, జోనల్ చైర్ పర్సన్ ముఖేష్, అధ్యక్ష, కార్యదర్శులు నేరెళ్ల శ్రీనివాస్, కాసం మల్లికార్జున్, ఐ క్యాంప్ ఇంచార్జ వెంకటేశ్వర్లు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాందేవ్, హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, రేకుర్తి కంటి దవాఖాన వైద్యులు, ఏఎన్ఎం లు నేత్ర చికిత్స కోసం వచ్చిన లబ్ధిదారులు పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ఇక 'స్మార్ట్' కావలసింది పౌరసరఫరాల శాఖే!

**పేదవాడి చేతిలోకి వస్తున్న కొత్త స్మార్ట్ ఫుడ్ సెక్యూరిటీ కార్డు కేవలం ప్లాస్టిక్ ముక్క కాదు.. అది ఆహార హక్కుకు, ఆత్మగౌరవానికి గుర్తు. ఆగస్టు 15 నుంచి కొత్త స్మార్ట్ కార్డుల పంపిణీ ప్రారంభమైంది. క్యూఆర్ కోడ్, వాటర్‌ప్రూఫ్ పివిసి, భద్రతా లక్షణాలతో కార్డును ఆధునికీకరించడం స్వాగతించాల్సిందే. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పినట్టుగా పేదవాడు ఎవరి ముందు చేయి చాచకుండా ఆకలి తీర్చుకునే హక్కుకు ఈ కార్డు ప్రతీక కావాలి. ముఖ్యమంత్రి మరో విషయాన్ని చెప్పారు. గతంలో దొడ్డు బియ్యాన్ని కొందరు లబ్ధిదారులు వినియోగించకుండా ఇతర అవసరాలకు మళ్లించేవారని, ఇప్పుడు 48 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది. నాణ్యమైన బియ్యం పేదల ఇంటి అవసరానికి చేరడం నిజంగా మార్పే అయితే స్వాగతించాలి. కానీ ఆ మార్పు ప్రతి అర్హత కుటుంబం గడప వరకు చేరుతోందా? అన్నదే అసలు పరీక్ష. కార్డుపై సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫొటోలు ఉండి ప్రధాని మోడీ ఫొటో లేకపోవడంపై బిజెపి ప్రశ్నిస్తోంది. రాష్ట్రం అదనంగా సన్నబియ్యం ఇస్తోందని చెబుతున్నప్పుడు ప్రజలకు కావాల్సింది బొమ్మల గొడవ కాదు.. కేంద్రం ఎంత? రాష్ట్రం ఎంత? అన్న స్పష్టమైన లెక్క. భాగస్వామ్యాన్ని ప్రతిబింబించేలా కార్డుపై పునరాలోచిస్తే వివాదానికి తెరపడుతుంది. డీలర్ కమిషన్ విషయంలోనూ ప్రభుత్వం తాజా లెక్కలు బయటపెట్టాలి. 2023లో టన్నుకు రూ. 1,400 కమిషన్ నిర్ణయించినప్పుడు కేంద్రం రూ. 450, రాష్ట్రం రూ. 950 భరించే విధానం ఉంది.**

ఇప్పుడు 2026. ప్రస్తుతం డీలర్‌కు ఎంత? కేంద్రం వాటా ఎంత? రాష్ట్రం వాటా ఎంత? బకాయిలెంత? అన్నది పౌరసరఫరాల శాఖ స్పష్టం చేయాలి. ఇతర రాష్ట్రాల్లో డీలర్లకు చెల్లిస్తున్న కమీషన్‌తో పోల్చి తెలంగాణ పరిస్థితిని ప్రజల ముందుంచాలి. అసలు కనువిప్పు కలిగించాల్సిన సమస్య రేషన్ దుకాణం దగ్గరే ఉంది. వృద్ధుల వేలిముద్రలు పడక గంటల తరబడి మళ్లీ మళ్లీ ప్రయత్నించాల్సి వస్తోంది. వినియోగదారుడికీ, డీలర్‌కీ ఇబ్బందే. స్మార్ట్ కార్డు ఇచ్చి స్మార్ట్ సమస్యలు సృష్టించడం ఎందుకు? వేలిముద్ర విఫలమైతే ప్రతి రేషన్ దుకాణంలో ఐరిస్ స్కానింగ్ సౌకర్యం తప్పనిసరి చేయాలి. సాంకేతిక వైఫల్యం కారణంగా అర్హుడి రేషన్ ఆగకూడదు. ఇంకో మానవీయ ప్రశ్న ఉంది. ఇంటినుంచి బయటకు వెళ్లలేని వృద్ధ దంపతులు, మంచానికే పరిమితమైన వికలాంగులు, కుటుంబ సభ్యులు అందుబాటులో లేని ఒంటరి వృద్ధులు రేషన్ దుకాణానికి ఎలా వస్తారు? పింఛన్ గడపవద్దకు అందించే విధానం ఉన్నప్పుడు, అత్యవసర పరిస్థితుల్లో రేషన్‌ను కూడా వారి గడప వద్దకే చేర్చే ప్రత్యేక వ్యవస్థ ఎందుకు ఉండకూడదు? అధీకృత ప్రతినిధి లేదా ప్రత్యేక మొబైల్ పంపిణీ ద్వారా సరఫరా చేయాలి. కుటుంబ సభ్యులు ఎవరూ అందుబాటులో లేకపోతే ప్రభుత్వం లేదా గ్రామస్థాయి యంత్రాంగం బాధ్యత తీసుకోవాలి. సంక్షేమాన్ని ప్రకటించడం ప్రభుత్వ విజయం కాదు.. పౌరసరఫరాల శాఖ దగ్గర మరో లెక్క కూడా స్పష్టంగా ఉండాలి. రాష్ట్రంలో పాత కార్డులు ఎన్ని, కొత్తగా మంజూరైనవి ఎన్ని, తొలగించినవి ఎన్ని, పెండింగ్ దరఖాస్తులు ఎన్ని, కొత్త కార్డుల ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలు ఎన్ని అనే గణాంకాలను జిల్లాల వారీగా విడుదల చేయాలి. కార్డు ఇచ్చామని ప్రకటించడం ఒకటైతే, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి కార్డు చేరడం మరోటి. సన్నబియ్యం పంపిణీపైనా ప్రభుత్వం పూర్తి వివరాలు వెల్లడించాలి. 48లక్షల కుటుంబాలకు సన్నబియ్యం ఇస్తున్నప్పుడు నెలకు ఎంత ధాన్యం అవసరం? కొనుగోలు, మిల్లింగ్, రవాణా, నిల్వ, పంపిణీతో కలిపి ప్రభుత్వంపై పడే భారం ఎంత? కేంద్రం అందించే ఐదు కిలోల ధాన్యంతో రాష్ట్రం అందించే అదనపు కిలో ఎలా కలుస్తోంది? రేషన్ వ్యవస్థలో మార్పు అంటే కార్డు రూపం మార్చడం మాత్రమే కాదు. అర్హత గుర్తింపు నుంచి ధాన్యం కొనుగోలు వరకు, గోదాము నుంచి డీలర్ దుకాణం వరకు, అక్కడి నుంచి లబ్ధిదారుడి గడప వరకు ప్రతి దశను పౌరసరఫరాల శాఖ పర్యవేక్షించాలి. నెలవారీగా, జిల్లాల వారీగా పంపిణీ, మిగులు, తిరస్కరణలు, బయోమెట్రిక్ విఫలతలు, ఫిర్యాదుల పరిష్కారంపై ప్రజలకు డ్యాష్‌బోర్డు తరహాలో వివరాలు అందుబాటులో ఉంచాలి. అప్పుడు బొమ్మలపై జరిగే రాజకీయ వివాదాలకంటే సేవలపై ప్రజల తీర్పే ముఖ్యమవుతుంది. రేషన్ దుకాణంలో వృద్ధులకు ప్రత్యేక క్యూలు, వికలాంగులకు ప్రాధాన్యత, యంత్రం పనిచేయని రోజుల్లో ప్రత్యామ్నాయ ధ్రువీకరణ వంటి ఏర్పాట్లు కూడా తప్పనిసరి కావాలి. డీలర్‌ను కూడా సమస్యల మధ్య ఒంటరిగా వదిలేయకూడదు. వేలిముద్రలు పడకపోయినా, నెట్‌వర్క్ పనిచేయకపోయినా, యంత్రం మొరాయించినా వినియోగదారుడి ఆగ్రహాన్ని డీలరే ఎదుర్కొంటాడు. అందుకే న్యాయమైన కమీషన్‌తోపాటు పరికరాల నిర్వహణ, ఇంటర్నెట్, విద్యుత్ వంటి సాంకేతిక సమస్యలకు ప్రభుత్వం ప్రత్యేక బాధ్యత తీసుకోవాలి. ప్రజల హక్కు పొందడానికి మధ్యవర్తి అవసరం లేని వ్యవస్థను నిర్మించాలి. ఫిర్యాదు చేస్తే సమయ పరిమితిలో పరిష్కారం చూపాలి. తప్పిదం జరిగితే బాధ్యులపై చర్య ఉండాలి. ఇదే నిజమైన పారదర్శకత, ఇదే బాధ్యతాయుతమైన సంక్షేమ పాలన. బొమ్మ ఎవరిదన్నది రాజకీయాలకు



వదిలేద్దాం. కానీ పేదవాడి చేతిలోని కార్డు ఆకలి ముందు పని చేస్తుందా? అన్నదే ప్రభుత్వానికి అసలు పరీక్ష. కేంద్రం తన వాటా చెప్పాలి. రాష్ట్రం తన వాటా చెప్పాలి. డీలర్ కమీషన్ చెప్పాలి. సన్నబియ్యం వ్యయం చెప్పాలి. కార్డు తయారీ ఖర్చు చెప్పాలి. అప్పుడు ప్రజలే ఎవరి పాత్ర ఎంతన్నది నిర్ణయిస్తారు. బొమ్మల పంచాయితీ ముగియాలి.

# పేద మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు.....- నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం....- మంత్రి వివేక్ వెంకటస్వామి....

**మెదక్, ఆగస్టు 17(అక్షర కలం):**

పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించి, వారిని స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర కార్మిక ఉపాధి భూగర్భ గనుల శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం, రూ.3.25 కోట్లతో నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) భవనాన్ని, చేగుంట మండలం రెడ్డిపల్లి గ్రామంలో 3.25 లక్షలతో నిర్మించిన కేజీబీవీ భవనాన్ని. మెదక్ ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, సంబంధిత ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో కలిసి మంత్రి గడ్డం వివేక వెంకటస్వామి సోమవారం ప్రారంభించారుఅనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినిలతో సమావేశమై సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. బాలిక విద్యను బలోపేతం చేయడంలో భాగంగా ప్రభుత్వం అనేక రకాల మౌలిక వసతులను కల్పిస్తూ కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తుందన్నారు. ఏమైనా సౌకర్యాలు ఉంటే మెరుగుపరిచేందుకు కృషి చేస్తానన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించి, వారు తమ కాళ్లపై తాము నిలబడేలా చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని . విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యధిక



ప్రాధాన్యతనిస్తూ పేదల పక్షపాతిగా పనిచేస్తోందని తెలిపారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ కస్తూరిబా గాంధీ విద్యాలయాల ఉపాధ్యాయుల సమస్యలపై సానుకూలంగా స్పందించాలని వారి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు, కస్తూరిబా గాంధీ విద్యాలయంలో ఏమైనా వసతులు పై తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ ఈరోజు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు అన్ని రకాల మౌలిక వసతులతో విద్యార్థినీ విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అభ్యసించే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని, క్రమశిక్షణగా మంచిగా చదువుకుని ఇటు జిల్లాతో పాటు గ్రామానికి కూడా మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ కేజీబీవీలో అదనపు తరగతి గదుల నిర్మాణ కార్యక్రమం పూర్తికావడం సంతోషంగా ఉందన్నారు. కేజీబీవీల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందుతున్నాయా లేదా అన్న అంశంపై ఏపీసీలు, కోఆర్డినేటర్లు, డీఈఓ ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తోందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు మంచిగా చదువుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ప్రభుత్వా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి కోసం "పోలీస్ ఆఫీసర్" కాళ్ల మీద పడ్డ ఓ రైతు.

**అక్షర కలం/ ఖమ్మం: వైరా**

వైరా రిజర్వాయర్ నుంచివెంటనే సాగునీటిని విడుదల చేయాలని కోరుతూ ఓ రైతు వినూత్న రీతిలో తన నిరసన తెలిపారు. వైరా ఎస్సై పుష్పాల రామారావు కాళ్లపై పడి కన్నీళు పెట్టుకున్నాడు. వైరా రిజర్వాయర్ నుంచి సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నీటిపారుదల శాఖ కార్యాలయం ముందు సోమవారం బీఆర్ఎస్ సీపీఎం సిపిఐ ఎంఎల్ మాస్లైన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు గంట సేపు ఆయా పార్టీల నాయకులు ధర్నా నిర్వహించారు.



ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ డిఈ నాగ బ్రహ్మయ్య ఆ పార్టీల నాయకులతో చర్చించారు. అదే సమయంలో వైరా ఎస్సై పుష్పాల రామారావు అక్కడకు చేరుకున్నారు. సాగునీటి కోసం ఆందోళన చేస్తున్న నాయకులు రైతులతో ఎస్సై మాట్లాడుతున్న సమయంలో తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామానికి చెందిన రైతు బోడేపూడి మాధవరావు ఎస్సై కాళ్లపై పడి కన్నీరు పెట్టుకున్నారు. లింగన్నపాలెం రెవెన్యూలో తాను నాలుగు ఎకరాల్లో వరి సాగు చేస్తున్నానని ఆ రైతు పేర్కొన్నారు. వెంటనే సాగునీరు విడుదల చేసి పంటలను కాపాడాలని కోరారు. అయితే ఆదివారం రాత్రి కుడి ఎడమ కాలువలకు సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన చర్చలో డీఈ నాగ బ్రహ్మయ్య మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావంతో ఉన్నతాధికారుల ఆదేశాలతో సాగునీటినివెంటనే సాగునీరు విడుదల చేసి పంటలను కాపాడాలని కోరారు. అయితే ఆదివారం రాత్రి కుడి ఎడమ కాలువలకు సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన చర్చలో డీఈ నాగ బ్రహ్మయ్య మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావంతో ఉన్నతాధికారుల ఆదేశాలతో సాగునీటిని విడుదల చేయలేమని పేర్కొన్నారు. దీంతో ఆయా పార్టీ నాయకులు రాత్రి నీరు ఎలా విడుదల చేశారని ప్రశ్నించారు. అనంతరం ఎస్సై రామారావు ఆందోళన చేస్తున్న నాయకులతో మాట్లాడి చర్చలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణార్జునరావు, సిపిఎం డివిజన్ కార్యదర్శి బిఆర్ఎస్ నాయకులు కట్ట కృష్ణారావు,భూక్యా వీరభద్రం, లాల్ మియా ఆయా పార్టీల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలి: ఎంపీ వద్దిరాజు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు చేయూతనందించేందుకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 2014 అక్టోబర్ 2వతేదీన గాంధీ జయంతి సందర్భంగా కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఈ పథకాల ద్వారా 13లక్షల మందికి పైగా ఆడబిడ్డల పెళ్లిళ్లకు సహాయం అందిందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆడబిడ్డల భవిష్యత్,ఆత్మ గౌరవంతో ముడిపడి ఉన్న ఈ పథకాలను ఎత్తివేసేందుకు కాంగ్రెస్ సర్కార్ కుట్ర చేస్తుండడం తీవ్ర బాధాకరమన్నారు. కాంగ్రెస్ పాలకుల కుట్రలు,కుయుక్తులను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు ఇచ్చిన పిలుపు మేరకు కొత్తగూడెం నియోజకవర్గంతో పాటు రాష్ట్ర అంతటా జరిగిన నిరసన కార్యక్రమాలలో గులాబీ శ్రేణులు పెద్ద సంఖ్యలో



పాల్గొని విజయవంతం చేశారని ఎంపీ రవిచంద్ర తెలిపారు. ఈ పథకాలకు తులం బంగారం జోడించి అమలు చేస్తామని ఊదరగొట్టిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చాక దాన్ని తుంగలో తొక్కుతూ పూర్తిగా హైకోర్టు తీర్పు సాకుతో రద్దుపర్చేందుకు ప్రయత్నించడం శోచనీయమన్నారు. ఈ కేసు విచారణ సందర్భంగా కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా హైకోర్టు 4 సార్లు ఆదేశించినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. మంచి పథకాలు అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందిన ఈ పథకాలను రద్దు పర్చకుండా కొనసాగించాలని ఎంపీ వద్దిరాజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.

# సాగర్ ఆయకట్టు రైతుల పంటలు ఎండిపోకుండా కాపాడాలి: మంత్రి తుమ్మల


**ప్రాజెక్టులోకి వస్తున్న నీటిని జాగ్రత్తగా వినియోగిస్తూ రైతులకు సకాలంలో సాగునీరు అందించాలిలి**

**కాలువలు, కెనాల్‌లను నిరంతరం పరిశీలిస్తూ నీటి వృథాను అరికట్టాలిలి**

**జిల్లా కలెక్టర్, నీటిపారుదల శాఖ అధికారులకు మంత్రి తుమ్మల కీలక ఆదేశాలు**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**

ఖమ్మం: ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు కింద రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోకుండా సకాలంలో సాగునీరు అందించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సాగర్ ఆయకట్టు పరిధిలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నీటి లభ్యతను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించేలా సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్, నీటిపారుదల శాఖ అధికారులకు సూచించారు. సాగర్ ఆయకట్టు పరిధిలో ప్రస్తుతం సాగు చేసిన పంటలకు అవసరమైన నీటిని సకాలంలో అందించాల్సిన అవసరం ఉందని మంత్రి తుమ్మల తెలిపారు. ఈ సమస్యను గత వారం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దృష్టికి, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డిలి దృష్టికి తీసుకువెళ్లినట్లు ఆయన పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సీతారామ ప్రాజెక్టు పంప్‌హౌస్‌లను ప్రారంభించి గోదావరి జలాలను సాగర్ ఆయకట్టు ప్రాంతాలకు అందించేందుకు వారు తక్షణమే కీలక ఆదేశాలు జారీ చేసినందుకు మంత్రి తుమ్మల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి గార్ల ఆదేశాల మేరకు సీతారామ ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేసే



ప్రక్రియను చేపట్టినట్లు మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా ఆగస్టు 15వ తేదీన అశ్వాపురం మండలం బిజ్జి కొత్తూరు వద్ద సీతారామ ప్రాజెక్టు మోటార్లను ప్రారంభించి గోదావరి జలాలను రాజీవ్ లింక్ కెనాల్ కు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా సాగర్ ఆయకట్టు కింద ఉన్న ప్రధాన చెరువులకు నీరు చేరుతున్నాయని మంత్రి తెలిపారు. సాగర్ ఆయకట్టు పరిధిలోని రైతులు సాగు చేసిన పంటలకు అవసరమైన నీటిని సక్రమంగా, సకాలంలో అందించేందుకు నీటిపారుదల శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ప్రధాన కాలువలు, ఉపకాలువలు, కెనాల్‌లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఎక్కడైనా గండ్లు, లీకేజీలు లేదా ఇతర సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే మరమ్మతులు చేపట్టి నీరు వృథాగా పోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటి ప్రవాహంలో ఎలాంటి అంతరాయం లేకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రాజెక్టులోకి వస్తున్న జలాలను అత్యంత జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు. రైతులకు అవసరమైన మేరకు నీరు అందేలా అధికారులు ప్రణాళికాబద్ధంగా నీటి విడుదలను చేపట్టాలని, ఒక ప్రాంతానికి అధికంగా నీరు వెళ్లి మరో ప్రాంతంలోని రైతులకు నీటి కొరత ఏర్పడకుండా సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. ఆయకట్టు చివరి భూముల వరకు నీరు చేరేలా ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. రైతులు కూడా నీటిని పొదుపుగా, అవసరానికి అనుగుణంగా వినియోగించుకోవాలని మంత్రి తుమ్మల కోరారు. కాలువలకు గండ్లు పడటం, నీటి ప్రవాహంలో అంతరాయం ఏర్పడటం లేదా ఇతర సమస్యలు కనిపించిన వెంటనే సంబంధిత నీటిపారుదల శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. రైతులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే అందుబాటులో ఉన్న నీటితో ఎక్కువ విస్తీర్ణంలోని పంటలను కాపాడుకోవచ్చని మంత్రి పేర్కొన్నారు. రైతులు వేసిన పంటలను కాపాడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. నీటి లభ్యత పరిమితంగా ఉన్న పరిస్థితుల్లో ప్రతి నీటి బొట్టును సమర్థవంతంగా వినియోగించి రైతులకు గరిష్ఠ ప్రయోజనం కలిగేలా అధికారులు పనిచేయాలని అన్నారు. సాగర్ ఆయకట్టు రైతుల పంటలను కాపాడేందుకు తక్షణం స్పందించి సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను విడుదల చేసేందుకు సహకరించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిలి కి, నీటిపారుదల శాఖ మంత్రి లి ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డికి ఖమ్మం జిల్లా ప్రజలు, రైతుల తరఫున మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

# కళ్యాణలక్ష్మి,షాదీముబారక్.పథకాలను రద్దు చేయవద్దు.

**రావులపల్లి.రాంప్రసాద్, మానె.రామకృష్ణ,**

**అక్షర కలం / భద్రాచలం**

సోమవారం రోజున రోజు భద్రాచలం లోకళ్యాణలక్ష్మి,షాదీ.ముబారక్.పథకాలనురద్దుచేయవద్దని డిమాండ్ చేస్తూభద్రాచలంనియోజకవర్గదీ=ూపార్టీకమిటీఆధ్వర్యంలోనిరసనకార్యక్రమంనిర్వహించడంజరిగింది. అనంతరంభద్రాచలం=ఋ.కార్యాలయంలోవినతిపత్రంసమర్పించడం జరిగింది ఈసందర్భంగాభద్రాచలంనియోజకవర్గంబిఆర్ఎస్.పార్టీసీనియర్.నాయకులురావులపల్లి.రాంప్రసాద్,మరియుమానె.రామకృష్ణ,మాట్లాడుతూ పేద ఆడబిడ్డల వివాహాలకు ఆర్థికభరోసాకల్పిస్తున్నఈపథకాలనునిరంతరంకొనసాగించాలని,పెండింగ్‌లోఉన్నలబ్ధిదారులకు వెంటనే చెక్కులుఅందించాలనిపేదలసంక్షేమపథకాలనుకొనసాగించాలి ఆడబిడ్డలకుఅండగాదీ=ూపార్టీఉంటుందని అన్నారుఈకార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గం చర్ల దుమ్ముగూడెం భద్రాచలం మండలాల పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# కాంట్రాక్టు మెడికల్ ఆఫీసర్ల ప్రొవిజనల్ మెరిట్ జాబితా విడుదల

**గద్వాల్ అక్షర కలం ప్రతినిధి**


జోగులాంబ గద్వాల జిల్లాలో చీఎవీ (నేషనల్ హెల్త్ మిషన్) కార్యక్రమం కింద కాంట్రాక్ట్ మెడికల్ ఆఫీసర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ప్రొవిజనల్ మెరిట్ జాబితాను విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సంధ్యా కిరణ్మయి సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొవిజనల్ మెరిట్ జాబితాను ఈ నెల 17వ తేదీన విడుదల చేసినట్లు వివరాలను ష్ట్రజూం://స్త్రుఃఎఝశ్రీ.వశ్రీఖఅస్త్రుఱఖ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు తెలిపారు. అలాగే ప్రొవిజనల్ మెరిట్ జాబితాను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నోటీసు బోర్డుపై ప్రదర్శించినట్లు పేర్కొన్నారు.



అభ్యర్థులకు జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 18వ తేదీ నుండి 20వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు లిఖితపూర్వకంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం, ఐడీఓసీ నందు సమర్పించవచ్చని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సూచించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట








# తొలి టెస్ట్‌కు భారీ అడ్డంకి!

భారత టెస్ట్ టీమ్ చారిత్రాత్మక మ్యాచ్‌కు సిద్దమైంది. రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా శనివారం గాలే వేదికగా జరిగే తొలి మ్యాచ్‌లో ఆతిథ్య శ్రీలంకతో అమీతుమీ తేల్చుకోనుంది. ఇది టెస్ట్‌ల్లో టీమిండియాకు 600వ మ్యాచ్ కావడం విశేషం. స్వాతంత్ర్యదినోత్సవం నాడే ఈ మ్యాచ్ ప్రారంభమవుతుండటం మరింత ప్రత్యేకత సంతరించుకుంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ)లో భాగంగా జరుగుతున్న ఈ సిరీస్ టీమిండియాకు అత్యంత కీలకం. డబ్ల్యూటీసీ 2027 ఫైనల్ బెర్త్ దక్కాలంటే ఈ సిరీస్‌ను టీమిండియా క్లీన్ స్వీప్ చేయాలి. దాంతోనే విజయమే లక్ష్యంగా శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని టీమిండియా బరిలోకి దిగుతోంది. శ్రీలంక కండిషన్స్‌కు అలవాటు పడేందుకు 10 రోజుల ముందే అక్కడికి వెళ్లి సన్నదమైంది. వామప్ మ్యాచ్ కూడా ఆడి గెలిచింది. అయితే తొలి టెస్ట్‌కు వర్షం ముప్పు పొంచి ఉంది. ఇప్పటికే వర్షం కారణంగా గాలే వేదికగా టీమిండియా సన్నాహకాలకు అంతరాయం ఏర్పడింది. శుక్రవారం కూడా టీమిండియా ప్రాక్టీస్ సెషన్‌కు వర్షం అడ్డంకిగా మారింది.

# శ్రీలంక జట్టును తేలికగా తీసుకోవద్దు

శ్రీలంకలోని గాలే అంతర్జాతీయ స్టేడియం వేదికగా ఆగస్టు 15 నుంచి భారత్, శ్రీలంక జట్ల మధ్య రెండు మ్యాచ్? ల టెస్ట్ సిరీస్‌లో భాగంగా మొదటి మ్యాచ్ ప్రారంభం కానుంది. తొమ్మిదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత జట్టు టెస్ట్ సిరీస్ ఆడేందుకు శ్రీలంకలో అడుగుపెట్టింది. ఈ నేపథ్యంలో శ్రీలంక కెప్టెన్ ధనంజయ డి సిల్వా మీడియా సమావేశంలో మాట్లాడుతూ టీమిండియాను హెచ్చరించారు. ఆతిథ్య శ్రీలంక జట్టును తేలికగా తీసుకోవద్దని.. ఈ సిరీస్ టీమిండియాకు అంత సులభంగా ఉండబోదని స్పష్టం చేశారు. భారత్, శ్రీలంక జట్లు చివరిసారిగా 2022లో బెంగళూరులో డే-నైట్ టెస్టులో తలపడ్డాయి. ఆ మ్యాచ్‌లో రోహిత్ శర్మ నాయకత్వంలోని టీమిండియా 238 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. అయితే ఆ తర్వాత ఈ రెండు జట్లు సుదీర్ఘ కాలం పాటు టెస్టుల్లో ఎదురు పడలేదు. ఐసీసీ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పరంగా ఈ సిరీస్ అత్యంత కీలకమైనదని.. ప్రస్తుతం స్టాండింగ్స్ లో మెరుగైన స్థానంలో ఉన్న శ్రీలంక భారత్ కు గట్టి పోటీనిస్తుందని ధనంజయ డి సిల్వా ధీమా వ్యక్తం చేశారు. సాధారణంగా గాలే స్టేడియం పిచ్ స్పిన్నర్లకు విపరీతంగా సహకరిస్తుందనే పేరుంది. అయితే ఈ సారి పిచ్ పరిస్థితులు భిన్నంగా ఉంటాయని శ్రీలంక కెప్టెన్ తెలిపారు. గత కొన్ని రోజులుగా పడుతున్న వర్షాల కారణంగా గ్రౌండ్ సిబ్బంది పూర్తి స్థాయిలో పిచ్ ను సిద్ధం చేయలేకపోయినప్పటికీ.. ఈ వికెట్ బ్యాటర్లకు బాగా సహకరిస్తుందని ఆయన వెల్లడించారు. ఇరు జట్ల బ్యాటర్లకు మంచి పరుగులు సాధించే అవకాశం ఉంటుందని డి సిల్వా అభిప్రాయపడ్డారు. గాయపడిన కుశాల్ మెండిస్ స్థానంలో సీనియర్ వికెట్ కీపర్ నిరోషన్ డిక్వెల్లాను జట్టులోకి తీసుకోవడంపై డి సిల్వా వివరణ ఇచ్చారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక



## సినిమా
CINEMA



# టాక్సిస్ కోసం కియారా చాలా కష్టపడింది

సినీ ప్రియులు ఎంతో ఎదురుచూస్తోన్న 'టాక్సిక్' మరికొన్నిరోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ తెరకెక్కించిన ఈ సినిమా ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది . తాజాగా ఈ సినిమా ఆడియో లాంచ్ ఈవెంట్‌ను ముంబయిలో నిర్వహించారు. ఈ సందర్భంగా యశ్ మాట్లాడుతూ.. కియారపై మరోసారి ప్రశంసలు కురిపించారు. కియార నిబద్ధత ఉన్న నటి. ఆమె ఈ సినిమా షూటింగ్‌కు వచ్చినప్పుడు నేను కొంచెం ఆందోళన పడ్డాను. ఎందుకంటే ఈ పాత్ర చాలా కఠినంగా ఉంటుంది. వర్షంలో తడిసే ఓ సన్నివేశం సులభంగా అయిపోతుందని అనుకున్నాం. కానీ, దానికి చాలా సమయం పట్టింది. ఆమె చాలా కష్టపడింది. ఆమె ప్రెగ్నెంట్ అని తెలిసిన తర్వాత కూడా అంతే అంకిత భావంతో సెట్స్‌కు వచ్చింది. నాతో పాటు గీతూ మోహన్‌దాస్ కూడా చాలా టెన్షన్ పడింది. మేమిద్దరం సెట్‌లో కియారకు బౌన్సర్లు, బాడీగార్డ్‌లుగా మారి జాగ్రత్తగా చూసుకున్నాం. ఆమె పడ్డ కష్టానికి తగిన గుర్తింపు కచ్చితంగా వస్తుంది.

## ఓ కుటుంబ కథా

# చిత్రమ్...విశ్వనాథ్ అండ్ సన్స్

కొన్నేళ్లుగా కుటుంబ కథలు అరుదుగా తెరకెక్కుతున్నాయి. అగ్ర కథానాయకులైతే అటువైపు దృష్టిపెట్టడమే మానేశారు. ఈమధ్యే మళ్లీ ఆ కథలకు పూర్వ వైభవం వస్తున్నట్టు అనిపిస్తోంది. పలువురు యువ దర్శకులు కుటుంబ కథలపై మళ్లీ దృష్టిపెడుతున్నారు. దర్శకుడు వెంకీ అట్లూరి తమిళ కథానాయకుడు సూర్యతో 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమా ద్వారా అదే ప్రయత్నం చేశారు. సంజయ్ విశ్వనాథ్ (సూర్య) ఓ సంపన్న కుటుంబానికి చెందిన వారసుడు. పేరున్న వ్యాపారవేత్త అయినా, 40 ఏళ్లు వచ్చినా వివాహం చేసుకోడు. తల్లి (రాధిక శరత్‌కుమార్) మాత్రం పెళ్లి చేసుకోవాలని, వారసుడిని కని ఇవ్వాలని పోరు పెడుతుంటుంది. దాంతో అమెరికా వెళ్లి సరోగసి ద్వారా ఓ బాబుని కని ఇంటికి తీసుకొస్తాడు. కానీ ఊహించని రీతిలో ఆ చిన్నారి అనారోగ్యానికి గురవుతాడు. చికిత్స చేసే క్రమంలో ఆ చిన్నారికి కన్నతల్లి అవసరం ఏర్పడుతుంది. దాంతో ఆమెని వెతుక్కుంటూ మళ్లీ అమెరికా వెళతాడు సంజయ్ విశ్వనాథ్. మరి తన బాబుకు జన్మనిచ్చిన తల్లి దొరికిందా? ఇంతకీ ఆమె ఎవరు? అమెరికా నుంచి ఇండియాకి రావడానికి అంగీకరిస్తుందా? లేదా? సంజయ్ పెళ్లి విషయంలో తన తల్లి కోరికని నెరవేర్చాడా? సంజయ్ జీవితంలో మదన కామేశ్వరి అలియాస్ మ్యాడీ (మమిత బైజు) ఎలా వచ్చింది? తదితర విషయాలన్నీ హృద్యంగా చిత్రీకరించారు. ఇంటిల్లిపాదీ కలిసి ఆస్వాదించే స్వచ్ఛమైన వినోదం, భావోద్వేగాలున్న సినిమా ఇది. హృదయాల్ని హత్తుకునే ఓ కుటుంబ కథని తెరపైకి తీసుకొచ్చారు వెంకీ అట్లూరి. తన శైలి క్లాస్, పరిణతితో కూడిన రచనతో సూర్యలోని క్లాస్ నటుడిని ఆవిష్కరించిన తీరు ఈ సినిమాకి హైలైట్. హీరో హీరోయిన్ల మధ్య వయసు తేడా, సరోగసీ ద్వారా కన్న బిడ్డతో ముడిపడిన భావోద్వేగాలు ఈ కథకు కొత్తదనం తీసుకొచ్చాయి. సంజయ్ – మ్యాడీ కలిసినప్పటి నుంచి సినిమాలో సందడే సందడి. ముఖ్యంగా సంజయ్ తల్లితో కలిసి మ్యాడీ చేసే అల్లరి చాలా బాగుంటుంది. కొన్ని సున్నితమైన సన్నివేశాల్ని దర్శకుడు డీల్ చేసిన తీరు చాలా బాగుంటుంది. సూర్య, మ్యాడీ బంధం ఏ తీరానికి చేరుతుందన్న ఆసక్తిని రేకెత్తిస్తూ ద్వితీయార్ధం మొదలవుతుంది. అయితే, కోర్ట్ సన్నివేశాలు, ఆ తర్వాత చోటు చేసుకునే నాటకీయ పరిణామాలతో వచ్చే సీన్లు పెద్దగా ఆకట్టుకోకపోగా కథ అక్కడక్కడే తిరుగుతున్నట్టు అనిపిస్తుంది. అంతలోనే రాధిక పాత్ర నేపథ్యంలో వచ్చే మలుపుతో కథ అనూహ్యంగా మరో దారిని తీసుకుంటుంది. దాంతో సినిమా కాస్త పక్కదారి పట్టినట్లు అనిపిస్తుంది. అంజలీదేవి (రవీనా టాండన్), ఆమె కూతురు, తల్లిదండ్రులతో ముడిపడిన సన్నివేశాల్లో కొన్ని భావోద్వేగాలు, నాజర్ పాత్రతో కొంత హాస్యం పండటం సినిమాకి కలిసొస్తుంది. ఈ కథకు ముగింపు కూడా క్లాస్‌గానే ఉంటుంది. ఇలాంటి కథలకు ఇదే సరైన ముగింపు అనిపిస్తుంది కానీ, మరింత హంగామా కోరుకునేవాళ్లకు అది సంతృప్తిని ఇవ్వకపోవచ్చు. సూర్యలోని క్లాస్ నటుడిని పూర్తిగా వాడుకున్న సినిమా ఇది. ఆయన పండించిన భావోద్వేగాలు సినిమాకి హైలైట్. మ్యాడీగా మమిత బైజు నటన ఈ సినిమాకి ప్రధాన ఆకర్షణ. జీవీ ప్రకాశ్‌కుమార్ పాటలు, నేపథ్య సంగీతం సినిమాకి బలం. విజువల్స్ ఆకట్టుకుంటాయి. దర్శకుడు వెంకీ రచన, మాటలు చాలా బాగున్నాయి.





అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ఉమ్మడి నల్గొండ జిల్లా పిపిసి సమావేశం

## -- పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



అక్షరకలం బిబినగర్

ఉమ్మడి నల్గొండ జిల్లా పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశం భువనగిరి పట్టణంలోని న్యూ వివేరా హోటల్‌లో ఘనంగా జరిగింది. భువనగిరి జిల్లాకు సంబంధించిన వివిధ అంశాలపై డీసీసీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ కీలక సమావేశంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.?ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్, పౌరసరఫరాలు నీటి పారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, అలాగే రోడ్లు-భవనాలు అండ్ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరయ్యారు.

**సమావేశంలో చర్చించిన అంశాలు...**

పార్టీకి సంబంధించిన వివిధ కమిటీల ఏర్పాటు, తాజా రాజకీయ పరిణామాలు, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంపై విస్తృతంగా చర్చించారు.? ప్రజా సమస్యల తక్షణ పరిష్కారం, సర్ ఫేజ్-2 కార్యాచరణను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లడంపై దిశానిర్దేశం చేశారు.?సమావేశంలో ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. సర్ ఫేజ్-2 ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ప్రణాళికలపై నాయకులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్తూ, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన శాసనసభ్యులు, మున్సిపల్ చైర్మన్లు, పీసీసీ జనరల్ సెక్రటరీలు, జిల్లా అధ్యక్షులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళా విభాగాల జిల్లా అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జనగాం వాచ్య తండ బి.టి. రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్



అక్షర కలం, చౌటుప్పల్

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో జనగాం గ్రామం నుండి వాచ్య తండ వరకు నిర్మించిన 3.5 కిలోమీటర్ల నూతన బి.టి. రోడ్డును ఈరోజు జనగాం గ్రామ సర్పంచ్ లోడే రఘు గౌడ్ కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి చొరవతోనే ఈ రోడ్డు నిర్మాణం సాధ్యమైందని,దీనివల్ల గ్రామ ప్రజలకు,తండ ప్రజల దశాబ్దాల రవాణా కష్టాలు తీరాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాచ్య తండ సర్పంచ్ వాకుడోత్ సుధాకర్ ,గ్రామశాఖ అధ్యక్షులు గడ్డం రవి,ఉపసర్పంచ్ ఎర్ర సుశీల లక్ష్మయ్య,సెక్రెటరీ కొర్ర కిషన్,వార్డు మెంబెర్ చుక్క అశోక్,మాజీ సర్పంచ్ గడ్డం శంకరయ్య,మాజీ గ్రామశాఖ అధ్యక్షులు గడ్డం యాదగిరి,మాజీ ఎంపీటీసీ బెల్లంకొండ శంకరయ్య,మంచాల జంగయ్య,బిచ్చానాయక్,గ్రామ శాఖ అధ్యక్షులు గోసుకొండ చంద్రయ్య,యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు చుక్క సైదులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు,గ్రామ ప్రజలు,తదితరులు,పాల్గొన్నారు..

# పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## --ప్రజలకు నమ్మకం కలిగేలా అధికారులు పనిచేయాలి
## -- జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

ప్రజావాణిలో వచ్చిన పెండింగ్ ఉన్న దరఖాస్తులను సత్వరమే పరిష్కరించి, ప్రజలకు నమ్మకం కలిగేలా అధికారులు బాధ్యతతో, చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించిన అనంతరం జిల్లా అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సోమవారం నుండి మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమైనందున జిల్లా స్థాయి అధికారులు కూడా మండల స్థాయి ప్రజావాణికి తప్పక హాజరై ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించాలన్నారు. మండల, డివిజన్, జిల్లా స్థాయిల్లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని చెప్పారు. ముఖ్యంగా రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా పెండింగ్‌లో ఉన్నందున వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని ఆదేశించారు. ఇరిగేషన్ శాఖకు సంబంధించిన దరఖాస్తులను కూడా త్వరగా పరిష్కరించి, పెండింగ్ దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని సూచించారు. మండల స్థాయి ప్రజావాణికి



పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు వాటిని ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. మండల స్థాయిలోనే సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకాన్ని ప్రజల్లో కల్పించాలని తెలిపారు. మండల స్థాయిలో పరిష్కారం కావాల్సిన దరఖాస్తులు జిల్లా స్థాయికి రాకుండా అక్కడికక్కడే పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ప్రతి అధికారి ప్రజల సమస్యలను బాధ్యతగా స్వీకరించి, చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. మండల స్థాయిలో వచ్చిన దరఖాస్తులపై జిల్లా అధికారులు క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహించాలని, మండల, డివిజన్ స్థాయిల్లో హెచ్‌ఓడీలతో సమీక్షలు నిర్వహించి పెండింగ్ పిటిషన్లను వేగంగా డిస్పోజ్ చేయాలని ఆదేశించారు. ప్రతి అధికారి వారానికొకసారి దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష చేసుకోవాలని సూచించారు. మండల స్థాయిలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి ట్యాబ్ లింక్ ద్వారా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవోలు, తహసీల్దార్లతో మాట్లాడి మండల స్థాయిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు న్యాయం జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేసి, దరఖాస్తుల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సోమవారం మొత్తం 146 దరఖాస్తులు రాగా , రెవెన్యూ శాఖకు 82 ఇతర శాఖలకు 64 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా స్థాయి ప్రజా వానికి రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి దశరథ,ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి పిడి శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు హాజరై ప్రజాలనుంచి విజ్ఞాపణలు స్వీకరించారు.

# గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలకు తీజ్ పండుగ ప్రతీక

అక్షరకలం దేవరకొండ



గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలకు తీజ్ పండుగ ప్రతీక అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ అన్నారు. దేవరకొండ మండల పరిధిలోని వడ్త్య తండా గ్రామంలో నిర్వహించిన తీజ్ ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన భీల్యానాయక్‌కు గ్రామ పెద్దలు, స్థానికులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక ఉపసర్పంచ్ వడ్త్య రఘు తన నివాసంలో ఆయనను శాలువాతో సత్కరించి, గిరిజన సాంప్రదాయ తలపాగా తొడిగి స్వాగతించారు. అనంతరం కేతావత్ భీల్యానాయక్ మాట్లాడుతూ... గిరిజనులు అత్యంత వైభవంగా జరుపుకునే పండుగల్లో తీజ్ ఒకటి అని పేర్కొన్నారు. ప్రకృతి అనుగ్రహం, వర్షాలు, పచ్చదనంతో పాటు సామాజిక సమైక్యతను చాటే ఆచార వ్యవహారాలతో ఈ పండుగను జరుపుకుంటారని తెలిపారు. సాంప్రదాయ నృత్యాలు, పాటలతో స్నేహితులు, బంధుమిత్రులతో కలిసి ఉత్సవాలు నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరమని ఆయన అన్నారు.

# కల్యాణ లక్ష్మి రద్దుకు కుట్ర?

## -- నల్లగొండ కలెక్టరేట్ ముట్టడించిన బిఆర్ఎస్ నేతలు

అక్షరకలం నల్గొండ

నల్లగొండ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో అక్రమాలు జరిగాయని, అర్హులైన పేదలకు వెంటనే ఇళ్లను కేటాయించాలని అలాగే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నల్లగొండ కలెక్టరేట్ వద్ద భారీ ధర్నా నిర్వహించారు. ?మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, నోముల భగత్ కుమార్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అర్ ఎస్ ప్రవీణ్ కుమార్ పాల్గొని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు.

**-పోలీసుల అడ్డుకావింపు.. నేతల నినాదాలు...**

కలెక్టర్ కు మెమోరాండం సమర్పించేందుకు వెళ్తున్న నాయకులను పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత



నెలకొంది. జాయింట్ కలెక్టర్ (జేసీ ) మెమోరాండం స్వీకరించడానికి రాగా, బిఆర్ఎస్ నాయకులు ఆయనకు ఇవ్వడానికి నిరాకరించి పోలీసుల వైఖరికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

**ఎట్టకేలకు కలెక్టర్ కు వినతిపత్రం..**

సుదీర్ఘ నిరసన అనంతరం గ్రీవెన్స్ సెల్ లో కలెక్టర్ ను కలిసేందుకు అనుమతి లభించింది. అనంతరం ఛాంబర్ లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కంచర్ల భూపాల్ రెడ్డి, నోముల భగత్ లు కలెక్టర్ తో భేటీ అయి తమ డిమాండ్లతో కూడిన మెమోరాండం సమర్పించారు.

**మీడియా సమావేశంలో నాయకుల ఆగ్రహం..**

కలెక్టర్ తో భేటీ అనంతరం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కంచర్ల భూపాల్ రెడ్డి మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ రద్దుకు కుట్ర.. రేవంత్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రద్దు చేయడానికి పూనుకుందని ఆరోపించారు. ఈ పథకాలపై కోర్టులో కేసు ఉన్నప్పటికీ, ప్రభుత్వం కావాలనే కోర్టులో సరైన వాదనలు వినిపించకుండా వ్యతిరేక తీర్పు వచ్చేలా ప్రయత్నిస్తోందని తీవ్రంగా విమర్శించారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా పొన్నం ప్రభాకర్ ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాలను నీరుగార్చేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. నల్లగొండలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో డబ్బులు తీసుకొని అనర్హులకు ఇళ్లను కట్టబెట్టారని, దీనిపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి నిజమైన అర్హులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ రామచంద్రు నాయక్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు రేవంటే మల్లికార్జున్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, దేప వెంకట్ రెడ్డి, ఐతగోని యాదయ్య, రావుల శ్రీనివాస రెడ్డి, కార్పొరేటర్లు పెతిక యాదయ్య, పేర్ల అశోక్, రత్నగిరి శ్రీనివాస్, కుందూరు ప్రవీణ్ రెడ్డి, బాణావత్ దీప్లా, దొడ్డి రమేష్, గోపగోని స్వాతి రాజశేఖర్, దండంపల్లి సత్తయ్య, కందుల లక్ష్మయ్య, సుంకిరెడ్డి వెంకట్ రెడ్డి, రంజిత్, వజ్జే శ్రీనివాస్, జహంగీర్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోకలిబండతో కుమారుడి దారుణ హత్య

## - తీజ్ వేడుకల్లో చెలరేగిన గొడవ
## - చందంపేట మండలం వెంకట్ గాని తండాలో ఘటన

అక్షరకలం దేవరకొండ



కన్నతండ్రే కాలయముడయ్యాడు. క్షణికావేశంలో రోకలిబండతో తలపై బలంగా బాదడంతో కుమారుడు అక్కడికక్కడే ప్రాణాలు విడిచిన దారుణ సంఘటన నల్గొండ జిల్లా చందంపేట మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని వెంకట్ గాని తండాకు చెందిన నేనావత్ లష్కర్, తన కుమారుడైన మకట్ లాల్ మధ్య గొడవ జరిగింది. గ్రామంలో జరుగుతున్న తీజ్ వేడుకల్లో భాగంగా ఇద్దరి మధ్య మొదలైన చిన్నపాటి వివాదం తీవ్ర ఘర్షణకు దారితీసింది. ఈ క్రమంలో తీవ్ర ఆగ్రహానికి గురైన తండ్రి లష్కర్.. ఇంట్లోని రోకలిబండతో కుమారుడు మకట్ లాల్ తలపై దారుణంగా దాడి చేశాడు. తీవ్ర గాయాలవ్వడంతో మకట్ లాల్ అక్కడికక్కడే మృతి చెందాడు.సమాచారం అందుకున్న ఎస్ఐ లోకేష్ సిబ్బందితో కలిసి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించి, పంచనామా నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# చిట్యాల మండలం ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

అక్షర కలం : చిట్యాల




భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా 95-నకిరేకల్ (ఎస్సీ) అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని చిట్యాల మండలానికి సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితాను సోమవారం చిట్యాల తహసిల్దార్ విజయ్ కుమార్ విడుదల చేశారు. మండలంలోని మొత్తం 55 పోలింగ్ కేంద్రాల్లో సంబంధిత బూత్ లెవెల్ అధికారులు జాబితాను ప్రచురించారు. చిట్యాల మండలంలో మొత్తం 44,770 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 22,256 మంది పురుషులు, 22,513 మంది మహిళలు, ఒకరు ఇతరులు ఉన్నట్లు తహశీల్దారు తెలిపారు. ఓటర్లు తమ పేర్లు ముసాయిదా జాబితాలో ఉన్నాయో లేదో సంబంధిత పోలింగ్ కేంద్రంలో, బి ఎల్ ఓల వద్ద లేదా ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్ ద్వారా పరిశీలించుకోవాలని సూచించారు. అర్హత ఉన్న వారు కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఫారమ్-6, ఓటరు పేరు తొలగింపునకు ఫారమ్-7, ఓటరు వివరాల్లో మార్పులు, చిరునామా మార్పు, ఫొటో తదితర సవరణల కోసం ఫారమ్-8 సమర్పించవచ్చని తెలిపారు. దరఖాస్తులను సంబంధిత బి.ఎల్.ఓలకు లకు, ఆన్‌లైన్ ద్వారా ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌ల ద్వారా ఏ ఈ ఆర్ ఓ, ఈఆర్ఓ అధికారులకు సమర్పించవచ్చని చిట్యాల తహశీల్దారు విజయ్ కుమార్ పేర్కొన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

## ప్రజావాణిలో అధికారులకు జర్నలిస్టు సంఘాల వినతి

తుంగతుర్తి, ఆగస్టు 17 (అక్షర కలం):

గడిచిన 30 సంవత్సరాలుగా ఎలాంటి జీతభత్యాలు లేకుండా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, ప్రభుత్వానికి--ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న స్థానిక జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే--ఐజేయు, టిడబ్ల్యూజెఎఫ్ సంఘాల నాయకులు సోమవారం ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేశారు.తుంగతుర్తి తహసీల్దార్ దయానందం, ఎంపీడీవో ఉపేందర్‌రావులకు జర్నలిస్టు సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా జర్నలిజం వృత్తిని నమ్ముకుని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టులకు సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

**ప్రభుత్వ భూములను పరిశీలించి స్థలాలు కేటాయించాలి**

స్థానికంగా పనిచేస్తున్న జర్నలిస్టుల వివరాలను పరిశీలించి, ప్రభుత్వానికి అందుబాటులో ఉన్న భూములను గుర్తించి అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.దీర్ఘకాలంగా జర్నలిజం రంగంలో సేవలందిస్తున్న వారికి ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

**ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి**

జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారానికి కృషి



చేయాలని తహసీల్దార్‌ను కోరారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టులు నిర్వహిస్తున్న కీలక పాత్రను గుర్తించి ప్రభుత్వం వారికి తగిన ప్రోత్సాహం అందించాలని సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే--ఐజేయు, టిడబ్ల్యూజెఎఫ్ సంఘాల నాయకులు, స్థానిక జర్నలిస్టులు పాల్గొన్నారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# జర్నలిస్టులకు అండగా నిలిచే నాగభూషణం....

- ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ జన్మదిన వేడుకలు...



**కొల్చారం, ఆగస్టు 17( అక్షర కలం ):**

కొల్చారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద సీనియర్ జర్నలిస్ట్ చౌరి నాగభూషణం జన్మదిన వేడుకలను జర్నలిస్టులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నాగభూషణానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ నాగభూషణం తమకు కేవలం సహచర జర్నలిస్ట్ మాత్రమే కాకుండా అన్నలాంటి ఆత్మీయుడని అన్నారు. జర్నలిస్టులకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా ఒక్క ఫోన్ చేయగానే స్పందించి, సమస్య పరిష్కారం కోసం ముందుండే వ్యక్తి నాగభూషణం అని కొనియాడారు. జర్నలిస్టుల సమస్యలు, అవసరాల విషయంలో ఎక్కడికైనా తమతో కలిసి ముందడుగు వేసే నాగభూషణం లాంటి వ్యక్తి తమ మధ్య ఉండటం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులోనూ జర్నలిస్టులకు అండగా నిలిచి, అందరినీ ఆప్యాయంగా చూసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, చింతల రమేష్, వడ్డే రాజు, భూపాల్, ఎండుగుల నవీన్, యాదగిరి, అందనగరం ఏసురత్నం, భాస్కర్, వంశీ, జోగయ్య, లక్ష్మీనారాయణ గౌడ్, పి సి జోగయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పిల్లల రాజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నాగ దేవత ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

**సిద్దిపేటలో నాగుల పంచమి సందర్భంగా నాగ దేవత ఆలయాన్ని సందర్శించిన సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ**

**సిద్దిపేట ప్రజలకు నాగుల పంచమి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హరికృష్ణ**

**అక్షర కలం సిద్దిపేట ఆగస్టు 17:**



సిద్దిపేట పట్టణంలో నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని నాగ దేవత ఆలయాన్ని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా నాగ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండేలా మంచి వర్షాలు కురవాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ పూజారులు పూజల హరికృష్ణని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగాపూజల హరికృష్ణ మాట్లాడుతూ నాగ దేవత ఆలయానికి ఎంతో విశిష్టత ఉందని, పురాతన ఆలయం అని ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సిద్దిపేట ప్రజలందరికీ నాగుల పంచమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆరోగ్యం, శాంతి వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశీస్సులతో ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తానని హరికృష్ణ గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపిక్రిష్ణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి,కలీముద్దున్ అహ్మద్,దాస అంజన్న,మార్క సతీష్,డీసీసీ మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి,బర్మా రాములు,అంజి రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్స్ బుస్సరాజశేఖర్ ,సాదుల పవన్ , కొడారి మల్లారెడ్డి,పుల్లూరి టెంపుల్ చైర్మన్ రాములు,వెంకట్ రెడ్డి,బంక చిరంజీవి,ఆత్మ కమిటీ మెంబెర్ చోట అజమాత్,టెంపుల్ డైరెక్టర్ ఉప్పెరెట్ల సంతోష పాల్గొన్నారు.

# సాఫ్ట్‌వేర్ ఉద్యోగి బలవన్మరణం

**హైదరాబాద్,**

హైదరాబాద్‌లోని మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బోడుప్పల్ శ్రీ సాయిరామ్ నగర్‌లో విషాద ఘటన చోటుచేసుకుంది. 29 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఉద్యోగి రేగు మహేశ్ బలవన్మ రణానికి పాల్పడ్డాడు. బేగంపేటలోని ఓ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్న మహేశ్.. కొన్ని రోజులుగా ముభావంగా ఉంటున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శనివారం మహేశ్ కుటుంబ సభ్యులు సొంతూరుకు వెళ్లారు. దీంతో మహేశ్ ఇంట్లో ఒంటరిగా ఉన్నాడు. ఈ క్రమంలో తల్లిదండ్రులు, చెల్లిని మిస్ అవుతున్నానంటూ తన చెల్లికి మెసేజ్ పంపించాడు. ఆ మెసేజ్‌పై అనుమానం వచ్చిన చెల్లి.. సమీప బంధువు గిరిబాబుకు సమాచారం అందించి ఇంటికి వెళ్లి చూడాలని కోరింది. గిరిబాబు మహేశ్ ఇంటికి వెళ్లి పరిశీలించగా.. పడక గదిలో ఉరివేసుకున్న స్థితిలో మహేశ్ కనిపించాడు. వెంటనే కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మహేశ్ బలవన్మరణానికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. వ్యక్తిగత, కుటుంబ లేదా ఉద్యోగ సంబంధిత కారణాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల విచారణ అనంతరం వెల్లడికానున్నాయి.

# సెప్టెంబర్ 16 వరకు అభ్యంతరాల స్వీకరణ

**జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్**

**అక్టోబర్ 19న తుది ఓటరు జాబితా ప్రచురణ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు**

**ఓటరు జాబితా సవరణపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్**

**తప్పులు లేని పక్కా జాబితాను రూపొందించాలని స్పష్టీకరణ**

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**



ముసాయిదా ఓటరు జాబితా పై అభ్యంతరాలు, వాదనలను సెప్టెంబర్ 16 లోగా తెలియజేయవచ్చని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితా పై వచ్చిన అభ్యంతరాలన్నింటిని అక్టోబర్ 15లోగా పరిష్కరించి తుది ఓటరు జాబితాను అక్టోబర్ 19న ప్రచురించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయం నుండి ఆర్డీవోలు, తహసీల్దార్లతో ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆగస్టు 17న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించడం జరిగిందని, ఎవరైనా ఓటర్లు, లేదా రాజకీయ పార్టీల ప్రతినిధులు ముసాయిదా ఓటరు జాబితా పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 17 నుండి, సెప్టెంబర్ 16 వరకు తెలియజేయవచ్చని చెప్పారు. ఇలా వచ్చిన అభ్యంతరాలన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి అక్టోబర్ 15 లోగా పరిష్కరించడం జరుగుతుందని, తదనంతరం అక్టోబర్ 19 న తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా ఓటరు జాబితాలో పేర్లు, లింగం, వయస్సు, చిరునామా, డివిజన్, పోలింగ్ స్టేషన్ తదితర వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో ఈఆర్వో ,ఏఈఆర్వోలు పరిశీలించాలని, మరణించిన, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని చెప్పారు. ప్రతి అభ్యంతరానికి సంబంధించి ప్రత్యేకంగా ఫైల్ ఏర్పాటు చేసి, సంబంధిత రికార్డులను పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. తుది ఓటరు జాబితా పై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి, డ్రాఫ్ లిస్టులోని వివరాలను వారికి అందుబాటులో ఉంచి అభ్యంతరాలు, తప్పులను పరిశీలించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. బీఎల్ఏలతో సమావేశాలు నిర్వహించి వారికి తగిన సూచనలు ఇవ్వాలని, పోలింగ్ కేంద్రాల వివరాలు, భవనాలు, ఫొటోలు తదితర అంశాలను పరిశీలించాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురణ సక్రమంగా జరిగేలా చూడాలని, ఇది వరకే గుర్తించిన ప్రదేశాలలో కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓటర్ల వివరాలలో ఎలాంటి తప్పులు లేకుండా ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించి, నిర్దేశించిన గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి దశరథ, జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి దేవ రాజ్, ఆర్డీవోలు, తహసిల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి అనేది ఒక పథకం మాత్రమే కాదు.. ఆడబిడ్డలు ఉన్న పేద కుటుంబాల్లో వెలుగులు నింపిన విప్లవం

**కెసిఆర్ పాలన లో సంక్షేమ పథకాల వెలుగులు... నేటి కాంగ్రెస్ పాలన లో చీకట్లు**

**కెసిఆర్ గారి మానస పుత్రిక అయిన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలను ఎత్తేసే కుతంత్రాలను బీఆర్ఎస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లో చూస్తూ ఊరుకోదు**

**పేదింటి ఆడపిల్ల జీవితాల్లో... చీకటిని నింపనున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలను రద్దు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్ర పన్నుతుంది..**

**అధికార కాంగ్రెస్ పార్టీ కి మా అక్క చెల్లెలు తగిన గుణపాఠం చెప్పుతారు**

**పేదింటి ఆడబిడ్డల తల్లిదండ్రుల కష్టాలను ప్రత్యక్షంగా చూసిన కేసిఆర్ ఈ పథకాలను అమలుచేసిండు...**

**నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అవగాహన లేక ప్రజలతో చెలగాటమాడుతున్నారు**

**చట్టబద్దత కోసం హైకోర్టులో కళ్యాణలక్ష్మి పథకం పై కేసు వేస్తే...కాంగ్రెస్ ప్రభుత్వం తడిబట్టవేసుకోని కాలయాపన చేస్తుంది**

**కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను రద్దుచేస్తే తెలంగాణ రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుంది**

**సిద్దిపేట లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించిన బి ఆర్ ఎస్ నాయకుల..**









**అక్షర కలం సిద్దిపేట ఆగస్టు 17:**

కెసిఆర్ తెచ్చిన సంక్షేమ పథకాలను రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని... పథకాలు రద్దు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు రద్దు చేస్తారని మాజీ ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్, సిద్దిపేట జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు బి ఆర్ ఎస్ నాయకులు అన్నారు... కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు రద్దు చేసే కుట్రలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి కి నిరసన గా సిద్దిపేట ఆర్ డి ఓ కార్యాలయం వద్ద బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు ధర్నా చేపట్టారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డిఓ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ఒక్కొక్కటిగా తొలగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నుతుందన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను వెంటనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందనీ..... రైతులకు కనీసం యూరియా కూడా దొరకడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ అసమర్ధ పాలన నుకప్పిపుచ్చుకునేందుకు బి ఆర్ ఎస్ నాయకులపై అసత్య ఆరోపణలు చేస్తుందని ఇది కచ్చితంగా ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం పథకాలు అమలు పరచాలని లేనిపక్షంలో బి.ఆర్.ఎస్ ఆధ్వర్యంలో చేపడతామని హెచ్చరించారు.

కళ్యాణ లక్ష్మి అనేది ఒక పథకం మాత్రమే కాదు..

ఆడబిడ్డలు ఉన్న పేద కుటుంబాల్లో వెలుగులు నింపిన విప్లవం. గ్యారంటీ కార్డులనే గాలికొదిలేసిన ఈ రోజుల్లో మేనిఫెస్టోలో ఇవ్వని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను అమలు చేసిన ఘనత కెసిఆర్ కి దక్కింది. 2014 లోఅధికారంలోకి రాగానే తొలి క్యాబినెట్లో నిర్ణయం తీసుకున్న కేసిఆర్ తొమ్మిదిన్నరేళ్ల పాటు అత్యంత విజయవంతంగా ఈ పథకాన్ని అమలు చేశారు. పేద కుటుంబాలకు పెద్దదిక్కుగా ఆడబిడ్డలకు మేనమామగా రాష్ట్రంలో 15 లక్షల మంది పెళ్లిళు జరిపించి దేశంలోనే సరికొత్త రికార్డును సృష్టించారు. స్వతంత్ర భారత చరిత్రలో ఏ నాయకుడు ఆలోచించని విధంగా, ఏ పాలకుడు సాహసించని తరహాలో కేసీఆర్ గారు ఈ విప్లవాత్మక పథకానికి శ్రీకారం చుట్టారు. తెలంగాణ నేలపై పురుడు పోసుకున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు.. దేశంలోని అనేక ఇతర రాష్ట్రాలకు కొండంత స్ఫూర్తినిచ్చాయి. కల్యాణ లక్ష్మి కింద ఇచ్చే లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని మభ్యపెట్టిన రేవంత్ సర్కార్ మూడేళ్లుగా మోసం చేసింది. మహిళా సంక్షేమంలో భాగంగా అమలుచేసిన కేసిఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ వంటి పథకాలను రేవంత్ రెడ్డి ఇప్పటికే పాతరేశారు. మానవీయ కోణంలో అమలు చేసిన ఒక్కో సంక్షేమ పథకం గొంతు కోస్తున్న రేవంత్ రెడ్డి చివరికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను సమాధి చేస్తున్నాడు. హైకోర్టులో కనీసం కౌంటర్ కూడా దాఖలు చేయకుండా కల్యాణలక్ష్మి పథకాన్ని పూర్తిగా ఎగ్గొట్టేందుకు వేసిన కుట్ర తెలంగాణ ప్రజలకు అర్థమయిపోయింది. గతంలో పెళ్లి టైంలో ఇచ్చిన కళ్యాణ్ లక్ష్మి చెక్కులను పిల్లలు పుట్టాక కూడా ఇవ్వలేని దుస్థితికి ఈ పథకాన్ని మూడేళ్లుగా దిగజార్చుతూ వచ్చారు. ఇప్పుడు అసలు పెట్టే విధంగా కోర్టు ఇలా భుజంపై తుపాకీ పెట్టి ఈ పథకాలను శాశ్వతంగా నామరూపాలు లేకుండా చేసే దుర్మార్గమైన కుతంత్రాన్ని రేవంత్ సర్కార్ అమలు చేస్తోంది. ఇప్పటికైనా సీఎం రేవంత్ ఈ కుట్రలు మానుకోకపోతే పేద కుటుంబాల్లోని ఆడబిడ్డలు, వారి తల్లిదండ్రుల శాపనార్థాలు ఈ కాంగ్రెస్ సర్కార్కు తగలడం ఖాయం. కెసిఆర్ మానస పుత్రిక అయిన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలను ఎత్తేసే కుతంత్రాలను బీఆర్ఎస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లో చూస్తూ ఊరుకోదు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని మభ్యపెట్టి చివరికి లక్ష రూపాయలు అందించే కల్యాణ లక్ష్మిని కూడా బంద్ చేయాలని చూస్తున్న రేవంత్ రెడ్డి అసమర్థతను చూసి తెలంగాణ సమాజం ఆగ్రహంతో రగిలిపోతుంది. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను నిలిపివేస్తే ఈ కాంగ్రెస్ సర్కార్ ను ఆడబిడ్డలు మహిళలు కలిసి బంగాళాఖాతంలో విసిరేయడం ఖాయమని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గం లో పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు , మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు, మాజీ కౌన్సిలర్స్, మండలాల అధ్యక్షులు, గ్రామాల అధ్యక్షులు, యువజన విద్యార్థి, మహిళా నాయకులు, పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దేశం లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో తెలంగాణ నెంబర్ వన్.....- మంత్రి వివేక్ వెంకట స్వామి....



మెదక్, ఆగస్టు 17(అక్షర కలం):

మెదక్ లోని కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం మహిళలకు స్మార్ట్ కార్డులను పంపిణి చేసిన జిల్లా ఇంచార్జీ మంత్రి వివేక్ వెంకటస్వామి, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్, జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ప్రజా పాలనలో మహిళలకు అనేక కార్యక్రమాలు చేయాలని ప్రభుత్వం భావిస్తోందని వైఎస్ హయంలో పావుల వడ్డీ రుణాలు ప్రారంభించారనీ గుర్తు చేశారు.రూ 23వేల కోట్ల రూపాయలు మహిళలకు రుణాలు అందించామని,ఈవి వాహనాలను కూడా మహిళలకు అందిస్తున్నామన్నారు. మహిళలకు బస్సు ఫ్రీ సదుపాయం కల్పించింది రాష్ట్ర ప్రభుత్వం ,పేదలకు సన్నబియ్యం ఇస్తుందన్నారు.పేద పిల్లలకు స్కూల్స్ లలో సన్న బియ్యంతో మంచి భోజనం పెడుతున్నాం అని,సంక్షేమ హాస్టల్ల విద్యార్థులకు మంచి భోజనం పెడుతున్నామన్నారు.త్వరలో విద్యార్థులకు ఫ్రీ టిఫిన్ పెడుతున్నామని, ప్రతి సంక్షేమ పథకం పేదలకు ఉపయోగ పడాలన్నదే ప్రజా ప్రభుత్వం సంకల్పం అన్నారు.గత ఏడాది మూడు వేల ఇందిరమ్మ ఇల్లు ఇచ్చాం. ఈ ఏడాది మరో 2500ఇల్లు ఇస్తున్నాం అని తెలిపారు.ఏ ఊరిలో పెంకుటిల్లు కనిపించవద్దన్నారు.రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా రూ 10లక్షల వరకు వైద్యం అందిస్తున్నామని,విద్యా, వైద్యానికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుంది పేర్కొన్నారు.రూ 200కోట్ల రూపాయలతో ఇంటిగ్రెటెడ్ స్కూల్స్,పబ్లిక్ స్కూల్స్ తరహా లో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ స్థాపిస్తున్నాం అని వివరించారు పేదలకు ఉచితంగా 200యూనిట్ల కరెంట్ వస్తున్నామని,స్మార్ట్ కార్డు ల లో ఫ్యామిలీ డిటైల్స్ ఉన్నాయి. దేశంలో ఎక్కడ అమలు చేయడం లేదన్నారు. గతంలో రేషన్ కార్డులలో అవకతవకలు జరుగుతుండే కానీ ఇప్పుడు ఆ పరిస్థితి ఉండదనీ స్పష్టం చేశారు. భూగర్భ గనుల శాఖ ద్వారా రూ 1000కోట్ల ఆదాయం తెచ్చామన్నారు.మహిళలకు 2500 ఇస్తామని మాట ఇచ్చామో ఇచ్చి తీరుతాం అని పునరుద్ఘాటించారు.తెలంగాణ లో ఆర్థిక పరిస్థితి బాగుచేసేందుకు సీఎం రేవంత్ కృషి చేస్తున్నారన్నారు. మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంలో అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలనుప్రవేశా ఎట్టిందన్నారు . గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో మహిళలకు మహాలక్ష్మి,పేదలకు సన్న బియ్యం, జీరో విద్యుత్, సబ్సిడీ సిలిండర్ లాంటి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్, అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, గ్రంధా లయాల చైర్మన్ సుహాసిని రెడ్డి, ట్రేని ఆర్డీవో అహ్మద్ మొహమ్మద్, మెదక్, రామయంపేట, తూప్రాన్ మున్సిపాలిటీల చైర్పర్సన్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని బీఆర్ఎస్ నిరసన



వీణవంక, ఆగస్టు 17 ( అక్షర కలం )

వీణవంక మండల కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తహశీల్దార్ కార్యాలయం ఎదుట భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నాయకత్వం లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ రమేష్ కు వినతిపత్రం అందజేశారు.గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు మేనమామలా అండగా నిలిచి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ?1,00,116 లు ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారని ఈ సందర్భంగా నాయకులు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాడ సాధవరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాయిశెట్టి లత, సీనియర్ నాయకులు కామిడి శ్రీనివాస్ రెడ్డి,, మహేందర్ రెడ్డి, కాంతరెడ్డి, యాసీన్, అనిల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 17:

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తు లను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్లు పి చంద్రయ్య, వి రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ లతో కలిసి హాజరై అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మందమర్రి మండలం క్యాతనపల్లి లోని గాంధీనగర్ కు చెందిన



లింగంపల్లి లక్ష్మి తాము దినసరి కూలీగా పని చేసుకుంటూ జీవిస్తున్నామని, రెండు పడక గదుల ఇల్లు ఇప్పించి ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. హాజీపూర్ మండలం వేంపల్లి గ్రామానికి చెందిన మొగిలి మల్లయ్య తనకు వారసత్వంగా వచ్చిన భూమిని తన అన్నదమ్ములు దౌర్జన్యంగా ఆక్రమించుకొని బెదిరిస్తున్నారని, ఈ విషయమై న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి మండలం మాల గురుజాల గ్రామ సర్పంచ్ పెద్దబోయిన శ్యామలత తమ గ్రామ రైతులకు పంటల సాగు కొరకు మత్తడి మరమ్మత్తులకు తక్షణ సహాయం అందించి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.

# ప్రముఖ పర్యాటక కేంద్రంగా మెదక్ ఖిల్లా....

## - గనుల, భూగర్భ,ఉపాధి కార్మిక, పారిశ్రామిక శాఖల, ఇంచార్జీ మంత్రి వివేక్ వెంకట స్వామి....

## - మెదక్ ఖిల్లా పై ప్రత్యేక పోస్టల్ కవర్, స్టాంప్ ఆవిష్కరణ....

మెదక్, ఆగస్టు 17(అక్షర కలం):

మెదక్ పట్టణంలోని చారిత్రక మెదక్ ఖిల్లా పై ప్రత్యేక పోస్టల్ కవర్, స్టాంప్‌ను రాష్ట్ర పర్యాటక, బొగ్గు గనుల శాఖ మంత్రి, మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావుతో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ మెదక్ ఖిల్లాకు ఎంతో చారిత్రక ప్రాధాన్యత ఉందన్నారు. పురాతన కాలంలో నిర్మించిన మెదక్ ఖిల్లా పేరుతో ప్రత్యేక పోస్టల్ కవర్, స్టాంప్ విడుదల చేయడం అభినందనీయమని, ఇందుకు పోస్టల్ శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మెదక్ ఖిల్లాను ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలిసి కృషి చేస్తాయని మంత్రి పేర్కొన్నారు. స్వదేశీ దర్శన్ ప్రాజెక్ట్ కింద ఖిల్లా అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కేంద్ర పర్యాటక శాఖ నుంచి నిధులు తీసుకువచ్చేందుకు ఎంపీ రఘునందన్ రావు కృషి చేయాలని సూచించారు.గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా మెదక్ జిల్లా ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేదని మంత్రి



విమర్శించారు. మెదక్‌ను పర్యాటక రంగంలో మరింత అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున కేంద్రానికి ప్రతిపాదనలు పంపిస్తామని చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మెదక్ చర్చి అభివృద్ధికి రూ.30 కోట్ల నిధులు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. మెదక్ జిల్లాలోని చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాంతాలను అభివృద్ధి చేసి పర్యాటక రంగంలో జిల్లాకు మరింత గుర్తింపు తీసుకువస్తామని స్పష్టం చేశారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ మెదక్ ప్రాచుర్యాన్ని గుర్తించి భారత తపాలా శాఖ ఆధ్వర్యంలో పోస్టల్ స్టాంప్ కవర్ ప్రారంభోత్సవం చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. స్టాంపు ఆవిష్కరణ సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. పురాతన కట్టడం గా పేరెందిన ఈ కోట ప్రాచుర్యాన్ని గుర్తించి స్వదేశీ దర్శన్ కార్యక్రమంలో భాగంగా ప్రాచీన కాలంలో కట్టిన కోటలు పరిరక్షణలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం శుభ పరిణామంగా పేర్కొన్నారు.గతంలో కాకతీయ రాజుల కాలంలో మన మెతుకు సీమ అనే వచ్చిందన్నారు. మంజీరా పరివాహక ప్రాంతంలో పండిన వరి గింజలతో కాకతీయ రాజులకు అన్నం పెట్టేదని ఈ జిల్లాకు మెతుకు సీమ అని పిలవబడిందన్నారు. అనేక రాజకీయ కారణాలవల్ల ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు నిర్లక్ష్యాల వల్ల పూర్తిగా మెదక్ జిల్లా అని నిర్లక్ష్యానికి గురైందన్నారు, ఒక దశలో నిరాహార దీక్షలో కొట్లాడి మెతుకు సీమ జిల్లా కావాలనే దుస్థితి ఈ జిల్లా ప్రజలు నెట్ట వేయబడ్డారని ఆవేదన వ్యక్తం చేస్తూ చివరగా మెదక్ జిల్లా సాధించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,మెదక్ ఆర్డీవో రమదేవి, డి ఎస్ పి ప్రసన్న కుమార్ ,పోస్టల్ శాఖ అధికారులు,మెదక్ మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్,మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి..కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్, ఆగస్టు 17 ( అక్షర కలం ):



ప్రజావాణిలో అందిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణిలో డీఆర్వో స్వామి, వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం 225 దరఖాస్తులు రాగా, కరీంనగర్ నగరపాలక సంస్థకు 58, గృహ నిర్మాణ శాఖకు 56 దరఖాస్తులు వచ్చాయి.ప్రజావాణి కార్యక్రమాన్ని సీఎం క్యాంపు కార్యాలయం, సీఎస్ కార్యాలయం నిరంతరం పర్యవేక్షిస్తున్నందున 30 రోజులు దాటిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ లాగిన్‌లో అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. పింఛన్ల దరఖాస్తుల సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని, అర్హులైన ఒక్కరూ మిస్ కాకుండా చూడాలని తెలిపారు. యూనిఫాం పంపిణీలోనూ ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు.

### పింఛన్లకు ఫుడ్ సెక్యూరిటీ కార్డు ప్రామాణికం :

చేయూత పింఛన్లకు సంబంధించి డీఆర్‌డీఓ గీత, మెప్మా పీడీ స్వరూపారాణి మాట్లాడుతూ వృద్ధాప్య పింఛన్ మినహా మిగతా పింఛన్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఒంటరి మహిళలు, చేనేత, గీత కార్మికులు, దివ్యాంగులు తదితర అర్హులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కొత్త పింఛన్ల దరఖాస్తులకు ఆహార భద్రత కార్డునే ప్రామాణికంగా తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రతి గ్రామపంచాయతీ, మండల కేంద్రం, మున్సిపాలిటీ, నగరపాలక సంస్థ పరిధిలో పింఛన్ల కోసం హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో గ్రామసభలు, వార్డుసభలు, ప్రజాపాలన వారోత్సవాల్లో పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదన్నారు. గతంలో దరఖాస్తు చేయని వారు లేదా అవసరమైన పత్రాలు సమర్పించని వారు ఇప్పుడు నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం అధికారులు ఇంటింటికీ వెళ్లి అర్హులను గుర్తిస్తారని తెలిపారు.

# రైతులకు సొసైటీ అందిస్తున్న పథకాల పై విద్యార్థుల క్షేత్ర పరిశీలన

### సహకార సొసైటీని సందర్శించిన అగ్రికల్చర్ విద్యార్థులు

### రైతులకు అందిస్తున్న సేవలను వివరించిన పిఎసిఎస్ చైర్మన్

జమ్మికుంట, ఆగస్టు 17 (అక్షర కలం) :

చైతన్య డీమ్డ్ టు బి యూనివర్సిటీ హైదరాబాద్ అగ్రికల్చర్ విద్యార్థులు సురేష్ జ్ఞాన విహార్ యూనివర్సిటీ అగ్రికల్చర్ విద్యార్థులు సోమవారం జమ్మికుంట పట్టణంలోని రైతు సహకార సంఘాన్ని సందర్శించారు. జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రాజెక్టు వర్క్ నిర్వహిస్తున్న ఈ యూనివర్సిటీల అగ్రికల్చరల్ విద్యార్థులు రైతులకు సహకార సంఘం అందిస్తున్న సేవలపై క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ విద్యార్థులకు పిఎసిఎస్ చైర్మన్ పొన్నగంటి సంపత్ వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి విద్యార్థుల కు సొసైటీ అందిస్తున్న సేవల గురించి పూర్తిగా వివరించారు. ఈ



సందర్భంగా విద్యార్థులు రైతులకు సొసైటీ ద్వారా ఏ రకమైన సంక్షేమ పథకాలు అందిస్తారని వారికి సహకార సంఘం ద్వారా రుణాలు ఎలా ఇస్తారని పలు ప్రశ్నలు అడిగారు. దానికి స్పందించిన సొసైటీ చైర్మన్ మాట్లాడుతూ, సహకార సంఘంలో సభ్యత్వం ఉన్న ప్రతి రైతుకు ఒక ఎకరానికి 40 వేల రూపాయలను అప్పుగా ఇస్తామని అది కూడా 3 లక్షల వరకు మాత్రమే ఇస్తామని తెలిపారు. ఇచ్చిన అప్పు 6 నెలలకు చెల్లించాలని దానికి తక్కువ వడ్డీ ఉంటుందని ఒకవేళ ప్రభుత్వం రుణమాఫీ చేస్తే రుణం మాఫీ అవుతుందని లేకపోతే తిరిగి చెల్లించాల్సి ఉంటుందని విద్యార్థులకు తెలిపారు. అంతేకాకుండా బంగారం తాకట్టు పెట్టుకొని కూడా రైతులకు అతీతక్కువవడ్డీకి రుణాలు అందిస్తామని ఇది కేవలం రైతు సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన సహకార సంఘం అని తెలిపారు. ఇవే కాకుండా రైతులకు సబ్సిడీ రేట్లపై ఎరువులు అందిస్తామని వాటితోపాటు ఐకెపి కేంద్రాల ద్వారా రైతులు పండించిన ధాన్యాన్ని సొసైటీ ఉంటుందని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు వారికి కృతజ్ఞతలు తెలిపి ఇలాంటి సహకార సంఘాల సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం వల్ల మాకు కొన్ని విషయాలు సులభంగా తెలుసుకోవడం జరుగుతుందని సొసైటీ చైర్మన్ పొన్నగంటి సంపత్ అందించిన సహకారం మరువలేనిది అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ విద్యార్థులు డి నవ్య వి జోష్నా ఎన్ మమత రెడ్డి మనిషా హాజీరా మనిషి గంగా రేణుక ప్రవలిక సంధ్యారెడ్డి తోపాటు సురేష్ విజ్ఞాన విహార్ యూనివర్సిటీ విద్యార్థులు కే స్నిగ్ధ కే మోహన ప్రియదర్శిని డి యేసు రాజ్యం బి లహరి ఎస్ లిఖిత ఎం నాగ పూజిత కల్పన పి నవ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పంటల వైవిధ్యీకరణపై దృష్టి సారించాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 17:

రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశానికి నీటిపారుదల శాఖ ఎస్‌ఈ విష్ణు ప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో ఎల్‌నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం, భూగర్భ జలమట్టాలు తగ్గిపోవడం వంటి పరిస్థితుల నేపథ్యంలో రైతులు పంటల వైవిధ్యీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్‌తో పాటు రానున్న రబీ సీజన్‌లోనూ నీటి లభ్యత విషయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్న నీటిని మొదటి ప్రాధాన్యతగా త్రాగునీటి అవసరాలకు వినియోగించాల్సిన పరిస్థితి ఉందని, గొల??లవాగు ప్రాజెక్టుతో పాటు ఇతర ప్రాజెక్టులలోనూ వరి సాగుకు అవసరమైన స్థాయిలో నీరు అందుబాటులో ఉండే అవకాశం లేదని తెలిపారు. వరి పంటకు ఒక ఎకరాకు అవసరమయ్యే నీటితో సమానమయ్యే నీటిని వినియోగించి సుమారు 3 నుంచి 4 ఎకరాలలో ఆరు తడి పంటలను సాగు చేయవచ్చని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో రైతులు వరి నాట్లు వేస్తే పంటకు అవసరమైన నీరు పూర్తిస్థాయిలో అందకపోవడంతో పంట ఎండిపోయే ప్రమాదం, దిగుబడి తగ్గడం, ధాన్యం నాణ్యత దెబ్బతినడం వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. నీటి కొరత కారణంగా వరి గింజ పరిమాణం తగ్గి, దిగుబడి తగ్గడంతో పాటు పంటను మార్కెట్‌లో విక్రయించడంలోనూ రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో మొక్కజొన్న, కంది, పెసలు, మినుములు, అలసందులు వంటి తక్కువ నీటితో సాగు చేయగల పంటలను రైతులు ఎంచుకోవాలని, ఈ పంటలకు అవసరమైన మేరకు నీటిని అందించగలిగే అవకాశం ఉన్నందున పంటలు విజయవంతంగా సాగయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. పప్పుధాన్యాల సాగును ప్రోత్సహించేందుకు రైతులకు అవసరమైన విత్తనాలను కూడా అందించే చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మొక్కజొన్న, కంది, పెసలు, మినుములు తదితర పంటలకు ప్రభుత్వం కనీస మద్దతు ధర కల్పిస్తోందని, మొక్కజొన్నకు బహిరంగ మార్కెట్‌లో గరిష్ట మద్దతు ధర కంటే ఎక్కువ ధర లభిస్తున్న సందర్భాలు కూడా ఉన్నాయని తెలిపారు. నీటి లభ్యత, వర్షపాతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జూన్ 1వ తేదీ నుంచే రైతులకు పంటల ఎంపికపై అవగాహన కల్పిస్తున్నామని, అయినప్పటికీ కొంతమంది రైతులు వరి సాగు చేయాలని నిర్ణయిస్తే భవిష్యత్తులో నీటి కొరత కారణంగా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని తెలిపారు. భూగర్భ జలమట్టాలు తగ్గిన నేపథ్యంలో బోర్లపై ఆధారపడే రైతులు సైతం నీటి సమస్యను ఎదుర్కొనే అవకాశం ఉందని, రైతులు పరిస్థితులను అంచనా వేసి నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత నీటి పరిస్థితులపై రైతులకు వాస్తవ పరిస్థితిని వివరించి, పంటల వైవిధ్యీకరణపై అవగాహన కల్పించడంలో మీడియా సంస్థలు కూడా భాగస్వాములు కావాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాలలో నీటి లభ్యత, వర్షపాతం విషయంలో అనిశ్చిత పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టడం అవసరమని తెలిపారు. అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగిస్తూ ఎక్కువ విస్తీర్ణంలో పంటలు పండించాలంటే వరికి బదులుగా తక్కువ నీటితో సాగు చేసే పంటలను ఎంచుకోవాలని, ప్రస్తుత పరిస్థితులలో వరి సాగు చేసి నీటి కొరతతో పంట నష్టపోయే కంటే మొక్కజొన్న, కంది, పెసలు, మినుములు, అలసందులు వంటి పంటలను సాగు చేయడం రైతులకు ప్రయోజనకరమని తెలిపారు. రైతులు నీటి లభ్యతను ముందుగానే అంచనా వేసుకొని, వ్యవసాయ, వ్యవసాయ విస్తరణ, సాగునీటి శాఖల అధికారుల సూచనలు పాటిస్తూ పంటలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955